ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

అక్షరం
ADVERTISING HERE

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
మంగళవారం 10 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 253 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

జైపూర్, ఢిల్లీ పర్యటనకు సీఎం రేవంత్

కళాకారులకు చేయూత.. కాంగ్రెస్ సర్కారుకు దక్కిన భాగ్యం

సీఎం రేవంత్

హైదరాబాద్, డిసెంబర్ 9 (అక్షరం న్యూస్)
ప్రజా పాలన విజయోత్సవాల్లో ఆఖరి రోజున రాష్ట్ర సచివాలయం ప్రధాన ద్వారం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్, శాసనమండలి ఛైర్మన్లు, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈరోజును రాజకీయాలకు అతీతంగా పండుగల జరుపుకోవాలి అని అన్నారు. అలాగే ఎవరైనా తెలంగాణ తల్లి విగ్రహాన్ని కించపరచాలి అని అనుకుంటే.. చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపై ప్రతి ఏడాది డిసెంబర్ 9న ఉత్సవాలు జరపాలని నిర్ణయించాం. గత పదేళ్లలో తెలంగాణ తల్లి వివక్షకు గురైంది అని పేర్కొన్నారు.

కవులు, కళాకారులకు సన్మానం..

తెలంగాణ రాష్ట్ర గీతం రచించిన అందెశ్రీని తెలంగాణ ప్రభుత్వం శాలువా కప్పి సన్మానించింది.

తెలంగాణ తల్లి స్వరూపం మార్చకుండా

చట్టం చేస్తాం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, డిసెంబర్ 9 (అక్షరం న్యూస్)
భవిష్యత్‌లో ఏ ప్రభుత్వం వచ్చినా మార్చకుండా ఉండేలా చూస్తామని శాసనమండలిలో డిప్యూటీ సీఎ భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ తల్లి స్వరూపం అనేక రూపాల్లో ఉన్నాయని అన్నారు.తెలంగాణ తల్లి ప్రతి రూపాన్ని రూపకల్పన చేసి సచివాలయం సాక్షిగా ఆవిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. తెలంగాణ తల్లి ప్రతి రూపాన్ని చారిత్రక, సంస్కృతికి అద్దం పడుతూ.. కంటే, హారంతో, కాళ్ళకు మెట్టెలతో, పచ్చని చీరతో, మన పంటలకు చిహ్నంగా రూపొందించామన్నారు.
తెలంగాణ తల్లికి వాడిన వర్ణాలకు కూడా ప్రత్యేకత ఉందని భట్టి

టీ షర్టులతో లొల్లి

కెసిఆర్ మీ పిల్లలకు మర్యాద నేర్పించు మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 9 (అక్షరం న్యూస్)

కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ లేకుంటే మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. .అసెంబ్లీ శీతకాల సమావేశాలలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ రోజున ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని ఆరోపించారు మంత్రి కోమటిరెడ్డి. “కేసీఆర్.. మీ పిల్లలకు మర్యాద నేర్పించు. రోడ్లమీద టీ షర్టులతో లొల్లి పెడుతున్నారు” అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ బయట పిచ్చి వేషాలు వేస్తున్నారని.. తెలంగాణ తల్లి విగ్రహం ప్రారంభం కార్యక్రమంలో ప్రతిపక్షాలు తమ పాత్ర పోషించాలన్నారు.
ఈరోజు తెలంగాణ ప్రకటించిన సోనియమ్మకు శుభాకాంక్షలు తెలిపాల్సింది పోయి.. బయట నినాదాలు చేయడం సరైంది కాదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో అసలు తెలంగాణ పదమే లేదని మంత్రి అన్నారు.
తెలంగాణ తల్లి అంటే దేవతలా కాదు- మన ఇంట్లో అమ్మలా ఉండాలని తెలిపారు. తెలంగాణ తల్లి రూపంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదని మంత్రి కోమటి రెడ్డి అన్నారు. తెలంగాణ రాదనుకున్న సమయంలో నాలుగుకోట్లు మంది ప్రజల ఆకాంక్ష నెరవేర్చి తల్లి సోనియా గాంధీ అన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవతకు శుభాకాంక్షలు తెలిపారు.

భయం గుప్పెట్లో మన్యం

ఎప్పుడు ఏమి జరుగుతుందో?..
మావోయిస్టుల రాష్ట్ర బంద్
ఏజెన్సీలో రెడ్ అలర్ట్
ఐదు మండలాల్లో మూతపడిన దుకాణాలు
పోలీసుల ముమ్మర తనిఖీలు
కొనసాగుతున్న కూంబింగ్

ములుగు, డిసెంబర్ 9 (అక్షరం న్యూస్)
ఏటూరు నాగారాం మండలం చల్పాకలో జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమని, ఇందుకు నిరసనగా సోమవారం తెలంగాణ రాష్ట్ర బంద్‌కు మావోయిస్టు రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. అటు వైపు మావోయిస్టులు పిలుపు, ఇటు పోలీసులు అలర్ట్ అయ్యారు. ఆదివారంతో వారోత్సవాలు ముగిశాయి. వారోత్సవాలు ముగిసిన మరుసటి రోజున బంద్‌కు పిలుపు ఇచ్చారు.
వారోత్సవాల నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా జీడిపల్లిలో సీఆర్‌పీఎఫ్ క్యాంప్‌పై రెండు సార్లు దాడులకు మావోయిస్టులు పాల్పడిన సంగతి తెలిసిందే. దీంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో అని మన్యం ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటి వరకు

గ్రూప్2 పరీక్షల వాయిదాకు హైకోర్టు నో

HIGH COURT FOR THE
STATE OF TELANGANA

హైదరాబాద్, డిసెంబర్ 9 (అక్షరం న్యూస్)
టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రూప్2 పరీక్షలను వాయిదా వేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయినందున వాయిదా వేయలేమని స్పష్టం చేసింది.డిసెంబర్ 16న రైల్వే పరీక్ష ఉందని, ఒకే రోజు గ్రూప్-2, రైల్వే పరీక్షలు ఉన్నందున పరీక్షను వేరే తేదీకి మార్చాలని కోరుతూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి.అయితే, గ్రూప్-2 వాయిదా వేయడం వల్ల లక్షల మంది అభ్యర్థులు నష్టపోతారని టీజీపీఎస్సీ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇప్పటికే అభ్యర్థులంతా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నట్లు తెలిపారు.దీనిని పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం పరీక్షను వాయిదా వేసేందుకు నిరాకరిస్తూ పిటిషన్లు కొట్టివేసింది.

సివిల్ సర్వీసు మెయిన్ ఎగ్జామ్స్ ఫలితాలు విడుదల

హైదరాబాద్, డిసెంబర్ 9 (అక్షరం న్యూస్)
అఖిల భారత సర్వీసుల్లో ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (మెయిన్) పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి.ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20 నుంచి 29 వరకు మెయిన్ పరీక్షలు జరగ్గా.. ఈ ఫలితాలను సోమవారం సాయంత్రం



విద్యార్థులకు ఇక పండగే..

హైదరాబాద్, డిసెంబర్ 9 (అక్షరం న్యూస్)
తెలంగాణ వ్యాప్తంగా మూడు రోజులు పాఠశాలలకు సెలవులు రానున్నాయి. క్రిస్మస్ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పాఠశాలలకు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించింది. డిసెంబర్ 24 నుంచి 26 వరకు క్రిస్మస్ సెలవులు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 24న క్రిస్మస్ ఈవ్, 25న క్రిస్మస్, 26న బాక్సింగ్ డే జనరల్ హాలీడే కావడంతో వరుసగా మూడు రోజులు సెలవులు వస్తున్నాయి.

నెటిజన్లు జాగ్రత్త తెలంగాణ తల్లిని

కించపరిస్తే నేరమే



హైదరాబాద్, డిసెంబర్ 9 (అక్షరం న్యూస్)
తెలంగాణ తల్లిని కించపరిస్తే నేరమే అవుతుంది. ఈ మేరకు ప్రభుత్వం జీవో జారీ చేసింది. తెలంగాణ తల్లి విగ్రహం మన జాతి అస్తిత్వ, ఆత్మగౌరవల ప్రతీక అని తెలంగాణ తల్లి చిత్రాన్ని, రూపాన్ని వక్రీకరించడం గానీ, వేరే విధంగా చూపించడం గానీ నిషేధిస్తున్నట్లు ఆ జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది.తెలంగాణ

కళాకారులకు చేయూత.. కాంగ్రెస్ సర్కారుకు దక్కిన భాగ్యం

అదేవిధంగా తెలంగాణ తల్లి విగ్రహం రూపకర్త ప్రొఫెసర్ గంగాధర్, తెలంగాణ తల్లి విగ్రహం రూపొందించిన శిల్పి రమణా రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి సన్మానించారు.

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషి చేసిన కొందర్ని గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. ఉద్యం కోసం సర్వం త్యాగం చేసిన కొందరు ప్రముఖులను, కవులు, రచయితల్ని సన్మానించడంతో పాటు వారికి ఆర్థికంగా చేయూత అందించే అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.

తెలంగాణ గేయం రచించిన అందెశ్రీతో పాటు గూడ అంజయ్య, గద్దర్, గోడిశాల జయరాజ్, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, పైడి జయరాజ్, పాశం యాదగిరి, ఎక్కా యాదగిరిరావు (అమరవీరుల స్థూపం రూపశిల్పి) లాంటి 9 మంది కవులు, రచయితలు, కళాకారులను తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది. వీరికి ఫ్యూచర్ సిటీలో 300 గజాల ఇంటి స్థలంతో పాటు రూ.1 కోటి రూపాయల ఆర్థిక సాయం, తామ్ర పత్రాన్ని అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని" సీఎం ప్రకటించారు.

టీ షర్టులతో లొల్లి

ఈరోజు చరిత్రలో నిలిచి పోయిన రోజు అన్నారు. మా ముద్దు బిడ్డ శ్రీకాంతాచారి ఎల్బీనగర్ చౌరస్తాలో కాల్చుకుని జై తెలంగాణ అనే నినాదంతో నాలుగు రోజులు మృత్యువుతో పోరాటం చేసి మృతి చెందాడని అసెంబ్లీలో గుర్తు చేసుకున్నారు.

ఇవాళ చరిత్రలో నిలిచిపోయే రోజు.. మన అస్తిత్వనికి ప్రతికలైన వ్యవసాయం చేసుకునే తల్లిని ఇవ్వాల తెలంగాణ తల్లి రూపంలో గౌరవించుకునే సందర్భం అని మంత్రి అన్నారు. నాకు తెలంగాణ అంటే ఎక్కడ లేని అభిమానం అందుకే 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశా అన్నారు. 3 సంవత్సరాలు మంత్రి పదవిని అనుభవించే అవకాశం ఉన్న రాజీనామా చేసిన తర్వాత మళ్ళీ అటు వైపు చూడలే అన్నారు. మిలియన్ మార్చ్ లో రబ్బర్ బుల్లెట్స్ తగిలినా వెనక్కి తగ్గలేదన్నారు.

న్ని చేసిన తర్వాత కూడా రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాదు.. మన తల్లిలాంటి తల్లి లేకుండా కిరీటాలతో, వజ్ర వైడుర్యాలతో ఉన్న తల్లిని తీస్తారా అని కామెంట్స్ బాధాకరం అన్నారు. తెలంగాణ తల్లి అంటే చాకలి ఐలమ్మ లాగో, మన పల్లెటూరి తల్లిలాగో ఉంటుందని భావిస్తే.. ఇదేంటి ఇలా ఉందనిపించిందన్నారు. మన పోరాటాలు, ఉద్యమాలు, శ్రమజీవులకు ప్రతీకలైన వ్యవసాయం చేసుకునే మన తల్లిలాగ ఉండాలని ఇవ్వాల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన తెలంగాణ తల్లిని ఆవిష్కరించిందని తెలిపారు.

తెలంగాణ అంటే ఆత్మగౌరవం, స్వేచ్ఛా, చైతన్యం.. కానీ, గత పదేండ్లలో జరిగిన సంఘటనలు మనకు మాయని మచ్చల్లా వెంటాడుతున్నయన్నారు. అందుకే, ఇప్పుడు తెలంగాణ అస్థిత్వాన్ని సరైన స్థానంలో నిలబెట్టాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. ఈ క్రమంలోనే మన అస్థిత్వానికి ప్రతీకలు, నిజాయితీకి నిలువుటద్దాలు, కష్టానికి ప్రతిరూపాలైన వ్యవసాయం చేసుకునే స్త్రీమూర్తిని.. పోలిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించామన్నారు.

తెలంగాణ తల్లి నమూన విడుదల చేయగానే.. తలపై కిరీటం లేదు, మెడలో నెక్లెస్ లేదు, వంటికి పట్టుచీర లేదు.. తెలంగాణ అస్థిత్వాన్ని ఆగం చేస్తున్నరని కొందరు కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు.

మన తల్లికి కిరటం లేదు.. మన తల్లికి మెడలో నెక్లేస్ లేదు.. అచ్చ తెలంగాణ మహిళను పోలి ఉంటే అస్తిత్వం దెబ్బతిందా? అని ప్రశ్నించారు. కిరీటం లేదని అమ్మను అమ్మ కాదంటమా? ఇదెక్కడి వాదన అని అసెంబ్లీలో కోమటి రెడ్డి మండిపడ్డారు. మంత్రిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకునిగా నేను వాళ్లకు ఒక మాట చెప్పదల్చుకున్న అన్నారు. రాజకీయ ఎదుగుదల కోసం తెలంగాణ పేరు తొలగించుకునే అవకాశవాద పార్టీ కాదు కాంగ్రెస్ అన్నారు. ?రాజకీయాల కోసం తెలంగాణను తీసేసి బీఆర్ఎస్ అని పెట్టుకున్నవాళ్లకి తెలంగాణ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ పేరుకు ముందు తెలంగాణ అని రాసుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

నల్గొండ /అడవిదేవులపల్లి /డిసెంబర్ 9/ అక్షరం టౌన్ న్యూస్:
అడవిదేవులపల్లి మండల కేంద్రంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ పిలుపుమేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అనంతరం జడ్పీహెచ్ఎస్ మరియు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సుమారు 600 మంది విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల తెలంగాణ కల సాకారం చేసినటువంటి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని దేశ ప్రజలందరి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని అన్నారు కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు పెద్దింటి రామ్మూర్తి. కోరబోయిన రామయ్య . నాయకులు పేర్ల గంగరాజు. పిల్లి చిరంజీవి. శీలం వీరాంజనేయులు. అన్నే బోయిన మల్లికార్జున్. గడ్డం సైదయ్య. బొడ్డుపల్లి నారాయణ. నేతి నూరి జనార్ధన్. వెంకులు. పొదిల ఉదయ్. అల్లాని కోటయ్య. హాము. లచ్చు నాయక్. గందె శ్రీధర్. జల్లెడ లక్ష్మీనారాయణ. మట్ట సైదయ్య. సతీష్ రెడ్డి. మర్రి హనుమంతు. గొడుగు సైదయ్య. సైదా నాయక్. చాంప్ల నాయక్. జగదీష్. నారబోయిన కృష్ణ. కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

ఘనంగా సోనియాగాంధీ, జన్మదిన వేడుకలు

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 9/అక్షరం న్యూస్:
ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏఐసీసీ అగ్ర నాయకురాలు శ్రీమతిసోనియా గాంధీ జన్మ దిన వేడుకలు ఘనంగానిర్వహించారు కాం గ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబ రాలు నిర్వహించారుఈకార్యక్రమంలో మా జీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనా రాయణ మాజీ జడ్పిటిసిలు షేక్ గయాజు ద్దీన్ చినబాలి సామిల్ ఉషా గౌడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్ మాజీ ఎంపీటీసీ శకావథ్ అలి గఫార్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

విద్యార్థులకు బయోలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 9/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకుసోమవారం బ యోలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహిం చారుఈ టెస్ట్ లో తెలుగుమీడియంలోఅజ య్ కుమార్ జెడ్పిహెచ్ఎస్ అడివిలింగాల్ ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతిబి తేజశ్రీ జెడ్ పిహెచ్ఎస్ కళ్యాణి ఇంగ్లీష్ మీ డియంలో ఎస్ కావేరి కేజీబీవీఎల్లారెడ్డి ప్రథ మ బహుమతి బి ప్రణీత జడ్పిహెచ్ఎస్ అ న్నాసాగర్ ద్వితీయ బహుమతి గెలుచుకు న్నారుఅదేవిధంగా డిమానస సిహెచ్అక్షర

రెసిడెన్షియల్ విభాగంలోతెలంగాణ మోడ ల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ ద్వితీయ బ హుమతులు గెలుచుకొన్నారుగెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో 19వ నాడు జరగబోయే జిల్లా స్థాయి పరీక్షలకు హాజరు కావాలనిఉపాధ్యాయులు సూచించారుఈ కార్యక్రమంలోమండలవిద్యాధికారి వెంకటేశంజిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలఅడవి లిం గాలశివనరసింహారావు బయోలాజికల్ ఫో రం అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి బయోసై న్స్ ఉపాధ్యాయులు మామిడి రమేష్ మ హేందర్ గౌడ్ స్వాతి శ్రీనివాస్ రెడ్డి దేవేందర్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు

ఖమ్మం కలెక్టరేట్ లో ఏసీబీ అధికారుల సోదాలు..

రూ.40 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన సీనియర్ అసిస్టెంట్ నగేష్..

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)
ఖమ్మం కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులు ట్రెజరీ లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ నగేష్ ను లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ రిటైర్డ్ అయిన అటెండర్ భార్యకు పెన్షన్ డబ్బులు రూ. నాలుగు లక్షలు రాగా వాటిని శాంక్షన్ చేసేందుకు రూ.40,000 డిమాండ్ చేసినట్లు తెలిపారు. బాధితులు ఏసీబీని ఆశ్రయించడంతో సోమవారం సీనియర్ అసిస్టెంట్ నగేష్ రూ.40 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. బాధితురాలు తన భర్త పింఛను కోసం నగేష్ ని కలవగా రూ. 40 వేలు డిమాండ్ చేశారని దానికి సంబంధించిన ఆడియో, వీడియో రికార్డులతో తమను ఆశ్రయించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. రికార్డుల ఆధారంతో నిందితుడు నగేష్ ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ మున్సిపల్ చైర్మన్ పరామర్శ

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 9/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డిమండలంలోని రు ద్రారం గ్రామానికి చెందిన బయగోని రాము వాళ్ల అమ్మ అనారోగ్యంతో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆ సుపత్రిలో చికిత్సపొందుతున్న విషయంతె లుసుకొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడు ముల సత్యనారాయణ సోమవారం ఆస్ప త్రికి వెళ్లి ఆమెను పరామర్శించి సిబ్బందితో సదరుడాక్టర్ జావిద్ తో సంప్రదించి ఆరోగ్య పరిస్థితులనుఅడిగితెలుసుకున్నారు అనం తరండాక్టర్ రవీంద్ర మోహన్ తో చరవాణి లోమాట్లాడి చికిత్స పొందుతున్న రోగికి మె రుగైనవైద్యంఅందించాలనికోరారుఈ కార్య క్రమంలోఆయనతోపాటుమత్తమాల సొసై టీ వైస్ చైర్మన్ పద్మారావుఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డై రెక్టర్ గంగారెడ్డి సాయిబాబారవినవీన్ తది తరులున్నారు

చెట్టును ఢీకొన్న బైక్.. యువకుడు దుర్మరణం

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -09(అక్షరం న్యూస్)
బైక్‌పై వెళుతుండగా అదుపుతప్పి రోడ్డు పక్కన చెట్టును ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మండలంలోని గూడెం గ్రామ శివారులో చోటుచేసుకుంది.
గ్రామస్తుల కథనం ప్రకారం..
ముస్తాబాద్ మండలంలోని చిప్పల పల్లి గ్రామానికి చెందిన జంగేటి సాయి (17) ఇంటర్ సెకండ్ ఇయర్ ముస్తాబాద్ మండల కేంద్రం లోని ప్రభుత్వ కళాశాల లో చదువుతున్నాడు .సోమవారం రాత్రి తమకు ఉన్నా జేసీబీ వాహనం డ్రైవర్ తో పాటు డిజిల్ తేవడానికి అవునూర్ గ్రామం కు వెళుతున్న తరుణం లో గూడెం గ్రామ సమీపంలో బైక్ అదుపు తప్పి చెట్టును ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. రహదారి వెంటc వెళ్లే వారు 108, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెళ్లి పరిశీలించారు. అయితే, అతడు అప్పటికే మృతిచెందాడు. మృత దేహాన్ని స్థానిక సిరిసిల్ల ఏరియా ఆసుపత్రి కి తరలించారు మృతునికి తండ్రి జంగిటి కిషన్, తల్లి భాగ్య. ముగ్గురు అక్కలు ఉన్నారు. ఇద్దరి అక్కల పెండ్లి ఐనవని ఒక్కగాని ఒక్క కొడుకు మృతి చెందడం తో కన్న తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి గ్రామంలో విషాద ఛాయాలు అలుముకున్నాయి

తెలంగాణ తల్లి స్వరూపం మార్చకుండా చట్టం చేస్తాం

అన్నారు. తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చేందుకు టీజీకి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని భట్టి తెలిపారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించామన్నారు. ప్రతి ఏడాది 9వ తేదీని తెలంగాణ తల్లి ఆవిష్కరణ దినోత్సవంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. తెలుగుతల్లి ఫ్లై ఓవర్ పేరు మార్పును కూడా పరిశీలిస్తామని అన్నారు

భయం గుప్పెట్లో మన్యం

బంద్ ప్రశాంతంగా జరుగుతోంది.

ఐదు మండలాల్లో ప్రభావం
%ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం, మంగపేట, ఏటూరు నాగారాం, కన్నయ్యగూడ మండల కేంద్రాల్లో బంద్ ప్రభావం కనిపించింది. దాదాపు అన్ని దుకాణాలు మూసివేశారు. ఒక్క మందుల దుకాణాలు తప్ప మిగిలిన అన్ని వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. ఆర్టీసీ బస్సులతోపాటు ఆటోలు కూడా నిలిచిపోయాయి.
మన్యంలో హై అలర్ట్
ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమై సరిహద్దు ప్రాంతాల్లో రహదారులపై పోలీసు బలగాలను మోహరించారు. రాకపోకలు చేసే ప్రతి వాహనాన్ని ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. అలాగే ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలాల నుంచి వచ్చే అన్ని వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అనుమానితులను అదుపులోకి తీసుకుంటున్నారు. మూడు రోజులుగా కూంబింగ్ కూడా విస్తృతంగా చేపట్టారు.

నెటిజన్లు జాగ్రత్త తెలంగాణ తల్లిని

కించపరిస్తే నేరమే

తల్లి చిత్ర రూపురేఖలను బహిరంగ, ఇతర ప్రదేశాలలో గాని ఆన్ లైన్ లో గాని, సామాజిక మాధ్యమాలలో గాని, మాటలు లేక చేతలతో అగౌరవపరచడం, ధ్వంసం చేయడం, కాల్చడం, అవహేళన చేయడం, అవమానించడం లేదా కించపరిచడం నేరంగా పరిగణించబడుతుందని జీవోలో పేర్కొంది.

సివిల్ సర్వీసు మెయిన్ ఎగ్జామ్స్ ఫలితాలు విడుదల

విడుదల చేసింది.పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ)కు అర్హత సాధించిన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లతో జాబితాను విడుదల చేసింది.ఈ ఏడాది మొత్తం 1056 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు యూపీఎస్సీ గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించి జులై 1న ఫలితాలు వెల్లడించారు. ఆ తర్వాత సెప్టెంబర్‌లో మెయిన్ పరీక్షలు నిర్వహించిన అధికారులు..తాజాగా ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. త్వరలో నిర్వహించే ఇంటర్వ్యూలో సత్తా చాటిన వారిని ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్, ఇతర కేంద్ర (గ్రూప్ ఏ, గ్రూప్ బి) సర్వీసులకు ఎంపిక చేస్తారు.

జైపూర్, ఢిల్లీ పర్యటనకు సీఎం రేవంత్

హైదరాబాద్, డిసెంబర్ 9 (అక్షరం న్యూస్)
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. ఈనెల 11 నుంచి 13 వరకు మూడు రోజుల పాటు ఈ పర్యటన సాగనుంది. కాగా ఈ పర్యటనలో మొదటి రోజు తన వ్యక్తిగత పనుల నిమిత్తం జైపూర్ వెళ్లనున్న సీఎం.. అనంతరం రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు.మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఏఐసీసీ పెద్దలను కలిసి రేవంత్ రెడ్డి చర్చించనున్నారు. కాగా సీఎం ఢిల్లీ పర్యటనలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు, ఇతర ముఖ్యనేతలు ఉండనున్నారు. అలాగే కేంద్ర మంత్రులతో సమావేశమై రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అనుమతులపై విన్నవించనున్నారు.

రెండో పంటకు నీటిని విడుదల చేయండి.

ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ సుజాతనగర్/ 9 డిసెంబర్ /అక్షరం న్యూస్ : కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువు అదేవిధంగా పాల్వంచ మండల పరిధిలోని చింతల చెరువు ఆయకట్టు రైతులు రెండో పంటను సాగు చేసుకునేందుకు నీటిని విడుదల చేయాలని నీటి పారుదల శాఖ అధికారులను కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశించారు. నీటి పారుదల శాఖ జిల్లా ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ అర్జున్ను సోమవారం ఆదేశించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రెండో పంట సాగుకు నీటిని విడుదల చేయడం ద్వారా రైతులు లబ్ధి పొందుతారని, రైతులు సాగుకు సన్నద్ధం కావాలని సూచించారు. నీటి విడుదల వల్ల ఎలాంటి ఇబ్బందులు, అంతరాయం కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ వైద్యులచే కళాశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం,టెలీ మానస్ ప్రోగ్రామ్...

ఖమ్మం/ వైరా డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)
వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యులచే కళాశాల విద్యార్దులకు వ్యక్తిత్వ వికాసం,టెలీ మానస్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది దానిలో డాక్టర్ టి ఉదయలక్ష్మి మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ విద్యార్దులు ప్రతి చిన్న విషయానికి కృంగిపోకూడదని తెలియజేశారు. అలాగే డ్రగ్స్ ధూమపానం మద్యపానం వాడడం వల్ల విచక్షణ కోల్పోతారని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎల్ నవీన జ్యోతి మాట్లాడుతూ విద్యార్దులు మానసిక ఒత్తిడులకు లోనూ కాకూడదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వి ఎస్ ఆర్ కె శాస్త్రి పారా మెడికల్ ఆఫీసర్, జి ధనలక్ష్మి సిహెచ్ఓ , ఎంవి నరసింహారావు హెచ్ఈవో డి అనంతరాములు హెచ్. ఎస్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి యల్.నవీన జ్యోతి ఎన్ ఎస్ ఎస్ పి ఓ బి. ఈశ్వర రావు స్టూడెంట్ కౌన్సిలర్ యన్. ప్రసాద్ బాబు లైబ్రేరియన్. స్వప్న ఎకనామిక్స్ లెక్చరర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్దులు పాల్గొన్నారు.

కేతకి ఆలయ కమిటీ చైర్మన్ గా శేఖర్ పాటిల్... ?

సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 9 /అక్షరం న్యూస్ : -

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగంలోని కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పదవి ఎంపిక ఒక కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. గత నెల 17న దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ ధర్మకర్తల మండలికి నోటిఫికేషన్ జారీ చేసి ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించింది. నోటిఫికేషన్ జారీ చేసిన 20 రోజుల లోపు ధర్మకర్తలకై దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు. అయితే ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెందిన వారు అధిష్టానం సూచించిన వారే దరఖాస్తు చేసుకోవడం ఆనవాయితీగా వస్తుంది.గత 10 ఏళ్లుగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నందున ఇక్కడి కాంగ్రెస్ నాయకులకు ఏలాంటి అవకాశం లభించలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున ఆ పార్టీకి చెందిన వారే దరఖాస్తు చేసుకోవడానికి వీలు కలిగింది.కాకపోతే చైర్మన్ పదవి కోసం ప్రతిసారి ఇక్కడ చాలామంది ఆసక్తి చూపడంతో గట్టి పోటీ నెలకొంటుంది.జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటైన కేతకి సంగమేశ్వర ఆలయానికి ఎంతో చరిత్ర ఉంది.కావున చైర్మన్ పదవి కోసం ఎంతోమంది రంగంలో ఉండి పోటీ పడుతుంటారు. అయితే ఈసారి కూడా ఆలయ చైర్మన్ పదవి కోసం చాలామంది పోటీపడినప్పటికీ చివరగా ఈదులపల్లికి చెందినా శేఖర్ పాటిల్,కృష్ణాపూర్ కు చెందిన బస్వరాజ్ పాటిల్,కంబాలపల్లి కి చెందిన సంగ్రామ్ పాటిల్, ఎల్గోయికి చెందిన వీరుశెట్టి పాటిల్,దేవరంపల్లి కి చెందిన మరొకరు రంగంలో మిగిలారు. అయితే మండల, నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ అధిష్టానం ఎట్టకేలకు అందరికీ సరిది చెప్పి ఈదులపల్లి కి చెందిన శేఖర్ పాటిల్ ను చైర్మెన్ గా ఎంపిక చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో పార్టీ అభివృద్ధి కోసం శేఖర్ పాటిల్ కూడా తన వంతుగా ఎంతో కృషి చేశారని ఆయన చైర్మన్ గా ఉంటే ఇతర పోటీదారుల నుండి వ్యతిరేకత రాదనే ఉద్దేశంతో అధిష్టానం ఆయన వైపు మొగ్గు చూపిందని రాజకీయ పరిశీలకులు చెప్పుకుంటున్నారు. కాగా చైర్మన్ పదవికై రంగంలో ఉన్న మిగతా వారికి దఫా దఫాలుగా చైర్మన్ పదవిని కట్టబెట్టడం జరుగుతుందనీ అధిష్టానం నచ్చజెప్పడంతో కూడా వారు మిన్నుకుండిపోయారని ఇక్కడ చెప్పుకోవడం వినిపిస్తుంది.

ఏలాంటి విమర్శలకు, వ్యతిరేకతకు దారి తీయకుండా అధిష్టానం కేతకి ఆలయ కమిటీ చైర్మెన్ గా శేఖర్ పాటిల్ ను ఎంపిక చేసినట్లు తెలుస్తుంది.

ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ జన్మదిన వేడుకలు.

శంకరపట్నం/కరీంనగర్/డిసెంబర్ 9/ అక్షరం న్యూస్: -

.శంకరపట్నం మండల కేంద్రంలో సోమవారం సీనియర్ పాత్రికేయుడు తాళ్లపెల్లి సాగర్ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ సర్పంచ్ గట్టు తిరుపతి గౌడ్ సాగర్ పై అక్షంతలు వేసి ఆశీర్వదించారు. భక్తి గేయాన్ని తిరుపతి గౌడ్ ఆలపించి సబికులను ఎంతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం సీనియర్ నాయకుడు,సీనియర్ జర్నలిస్టు బూర్ల రాజు, ముంజ వెంకటేశ గౌడ్,అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలి

సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 9 /అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర సర్పంచుల జేఏసీ పిలుపుమేరకు తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ శేఖాపూర్ తాజా మాజీ సర్పంచ్ చిన్నారెడ్డ మల్చేల్మా తాండ సర్పంచ్ చందర్ చవాన్ రాయిపల్లి డి తాజా మాజీ సర్పంచ్ విజయ్ బూరిదిపాడు తాజా మాజీ సర్పంచ్ అబ్రహం హైదరాబాద్ బయలుదేరకుండా ఇవాళ ఉదయం ఇంటిదగ్గర అరెస్టు చేసి జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించినారు ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ గ్రామ ప్రథమ పౌరులుగా సర్పంచులుగా ఐదు సంవత్సరాలు గ్రామ ప్రజలకు సేవ చేసి సొంత డబ్బులతో గ్రామ అభివృద్ధి పనులను చేసినారు చేసిన పనుల డబ్బులను విడుదల చేయమని అడుగుతే చీటికిమాటికి ముందస్తు అరెస్టులు చేయడం సర్పంచులను అవమానించడమే అని ఇది మంచి పద్ధతి కాదని తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఘనంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

యంపి సురేష్ కుమార్ షేట్కర్ తో కలిసి కేక్ కట్ చేసిన మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్

సంగారెడ్డి జహీరాబాద్ / డిసెంబర్ 9 / అక్షరం న్యూస్

జహిరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్, మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా. ఏ చంద్రశేఖర్ పాల్గొని కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని, దశాబ్దాల ఉద్యమా కళ నెరవేర్చిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో పార్టీకి నష్టం జరిగినప్పటికీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టినందుకు కృషి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినిగం చేసుకొని ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, మండల అధ్యక్షులు, మక్సుద్ , నరసింహా రెడ్డి,పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ చైర్మన్

సంగారెడ్డి / జహీరాబాద్/ ఝరాసంగం / డిసెంబర్ 9 /అక్షరం న్యూస్

ఝరాసంగం మండల్ కొల్లూర్ నందు పటేల్ అధ్వర్యంలో గ్రామ మాజీ సర్పంచ్ మరియు మాజీ ఎంపీపీ కీర్తిశేషులు సుధామ పటేల్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన టిజిఐడిసి మాజీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్. ఇట్టి కార్యక్రమంలో వారితోపాటు డప్పూర్ సంగమేశ్వర్ ఖిజార్ ఖాన్ మాజీ జడ్పిటిసి వినీల నరేష్ మొహమ్మద్ అజీస్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే, చైర్మన్

సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 9 / అక్షరం న్యూస్

జహీరాబాద్ పట్టణం పస్తాపూర్ లోని ఎస్వీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో జహీరాబాద్ నియోజకవర్గ 991 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే మాణిక్ రావు, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆయా మండల అధ్యక్షులు,మాజీ జెడ్పీటీసీలు,మాజీ యం.పి.పిలు,మాజీ యం.పి.టి.సిలు,మాజీ సర్పంచ్ లు ,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా మరియు నియోజకవర్గ, మండల అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన విహారయాత్రకు వెళ్లిన విద్యార్థులు

BBR ZENITH HIGH SCHOOL
LODGE

సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 9 / అక్షరం న్యూస్

ఝరాసంగం మండల జిర్లపల్లి గ్రామ పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రకు రాజధాని నగరం హైదరాబాదు బయలుదేరిన జడ్పిహెచ్ఎస్ జీర్లపల్లి విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం, కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి ఉపాధ్యాయులు విజయలక్ష్మి అడివప్ప శ్రీనివాస్ మురళీమోహన్ యాదయ్య రాజు శ్యామల సిఆర్పి చిరంజీవి ఉన్నారు.

వృద్ధురాలిని కుటుంబ సభ్యులకు అప్పగింత

సంగారెడ్డి / జహీరాబాద్ / కోహిర్ / డిసెంబర్ 9 / అక్షరం న్యూస్

కోహిర్ మండలం దిగ్వాల్ గ్రామ శివారులో స్పృహ తప్పి పడిపోయిన వృద్ధురాలిని పిరమిడ్ ఫౌండేషన్ అశ్విని నైనా సప్న సహాయంతో కలిసి వృద్ధురాలి ఆచూకీ తీసుకొని పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వైద్య పరీక్షల నిమిత్తం దిగ్వాల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం కోహిర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఆశమ్మగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

సీతారాం ధూళిపాళలు

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 09 / అక్షరం న్యూస్ :

మణికొండ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరిందని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళలు అన్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో అల్కాపూర్, వెంకటేశ్వర కాలనీ, మణికొండ, పుప్పాలగూడ, నెక్నాంపూర్ లలో దోమల వృద్ధి విపరీతమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేపట్టి దోమల నివారణకు శ్రమించాల్సిన అధికారులు తమకేమి పట్టిందిలే అన్న చందంగా వ్యవహరించడం తగదన్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చేందుకు వెళితే కమిషనర్ కాంగ్రెస్ తలపెట్టిన సమావేశానికి జనాలను తరలించే పనిలో నిమగ్నమయ్యారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, షేక్ ఆరీఫ్, యాలాల కిరణ్, బొడ్డు శ్రీధర్, సుమ, ప్రసాద్, ఆశఫాక్ అలీ, కుమార్, అహ్మద్, శమీం, అహ్మద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో సంతృప్తి

- కౌన్సిలర్ ఉషారాణి

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 09 / అక్షరం న్యూస్ :

రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పాలనతో సంతృప్తిగా ఉన్నారని నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఇచ్చినహామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారు. ఏడాది కాలంగా కాంగ్రెస్ పాలనను చూసిన ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజల్లోకి వెళితే ప్రజలు సైతం మంచి స్పందనను ఇస్తున్నారని వివరించారు. ఇదే స్ఫూర్తితో మరో నాలుగేళ్ల పాటు పాలనను కొనసాగించడం జరుగుతుందని వెల్లడించారు.

మణికొండ నాల్గవ వార్డులో సమస్యలను పరిష్కరించాలి

- కౌన్సిలర్ వందనా నాగేష్

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 09 / అక్షరం న్యూస్ :

మణికొండ మున్సిపల్ పరిధిలోని నాల్గవ వార్డులో సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఆ వార్డు కౌన్సిలర్ వందనా నాగేష్ మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్, కమీషనర్ ప్రదీప్ కుమార్ లను కోరారు. ఈ మేరకు సోమవారం వార్డు పరిధిలో నెలకొన్న సమస్యలను చైర్మెన్, కమిషనర్ లను కాలనీవాసులతో కలిసి వివరించారు. ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. వరద నీటి ముంపుకు గురి అవుతున్న హుడా కాలనీ ఎంఐజీ నివాస గృహ సముదాయంలో శ్రీజ ఫుడ్స్ దగ్గర, వైఎస్ఆర్ చర్చ్ ఎదురుగా రెయిన్ వాటర్, డ్రెయిన్ వాటర్ చాంబర్స్ నిర్మించడం, చిరకాలంగా పెండింగ్ లో ఉన్న డాక్టర్ అంబేద్కర్ పార్క్ లో ఉన్న కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణానికి అనుమతులు, నిధులు కేటాయించాలని, డాక్టర్ అబ్దుల్ కలాం పార్క్ అభివృద్ధి పనులు పునః ప్రారంభించాలని, కరూర్ వైశ్య బ్యాంక్ రోడ్డులో, సర్దార్ పటేల్ పార్క్ ముందు ఒకటి స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని, మహాత్మాగాంధీ పార్కు అభివృద్ధికి అవసరమైన అనుమతులు, నిధులు కేటాయించాలని, భాగ్యలక్ష్మి కాలనీ రోడ్ నెంబర్ 3, 4 లలో సీసీ రోడ్డు వేయాలని, సర్దార్ పటేల్ పార్క్ ఓపెన్ జిమ్ మాట్ మార్చాలని, జిమ్ పరికరాలకు మరమ్మతులు చేయించాలని, కోతులు కాలనీల్లో సంచరిస్తూ ప్రజల్ని గాయాల పాలుచేస్తున్నాయని, కోతుల భారీ నుంచి కాపాడాలన్నారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మెన్, కమిషనర్లు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తానాషా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ఈరన్న, ఉపాధ్యక్షులు వాహిద్ ఖాన్, కోశాధికారి వెంకటేశ్వర రావు, కార్యనిర్వహణ కార్యదర్శి పీఎస్ఎన్. మూర్తి, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ మణికొండ ప్రధాన కార్యదర్శి తిప్పరాజు రమేష్ బాబు, భాగ్యలక్ష్మి కాలనీ అధ్యక్షులు రాజలింగం, ప్రధాన కార్యదర్శి రామ్ చందర్, కోశాధికారి వెంకటేశ్వర రావులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 09 / అక్షరం న్యూస్ :

అయ్యప్ప స్వామి ఆశీస్సులతో అయ్యప్పస్వామి మాలధారులు విజయవంతం చేయాలని మణికొండ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు సి బీరప్ప అన్నారు. మణికొండ మున్సిపాలిటీలోని మణికొండ క్వార్టర్స్ ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో ఓబీసీ మోర్చా రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ బి. శివ కుమార్ జన్మదిన సందర్భంగా సోమవారం అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమానికి ఆయన మాజీ ఎంపీటీసీ రాఘవరెడ్డితో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం జన్మదినం సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, బీజేపీ నాయకులు కేశవ చారి, రాజేష్, వెంకట్ చారి, శివరాం రెడ్డి, మనోజ్, జ్ఞానేశ్వర్, దివ్య జ్యోతి యోజన సంఘం అధ్యక్షుడు ఏ. నరేష్, మహేశ్వర్, మహేష్, మల్లేష్ గురుస్వామి, భాస్కర్ రెడ్డి గురు స్వామి, ప్రేమ్ గౌడ్ గురు స్వామి, కిరణ్ స్వామి, స్వాములు సంఘ సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 09 / అక్షరం న్యూస్ :

సోనియాగాంధీ సాహసోపేతమైన నిర్ణయంతోనే తెలంగాణ రాష్ట్ర కల సాకారమైందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్సీ సెల్ జల్ పల్లి నరేందర్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా ఆరాంఘర్ కూడలిలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని, పేదలకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడటానికి ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ, వారి ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ సాహసోపేతంగా ఈ నిర్ణయాన్ని తీసుకొని తెలంగాణను ఇచ్చారన్నారు. నాడు ప్రతిపక్షాలు సైతం తెలంగాణ బిల్లును కుటిల యత్నాలతో అడ్డుకోవాలని ప్రయత్నించిన లెక్క చేయకుండా రాష్ట్రాన్ని ప్రజలకు అంకితం చేశారని వివరించారు. ఈ కార్యక్రమం మైలార్దేవ్పల్లి డివిజన్ అధ్యక్షులు ఎన్ ధనుంజయ, బి బ్లాక్ అధ్యక్షులు మొహమ్మద్ కాలిక్, సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ ఇస్మాయిల్, శాస్త్రీపురం డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి, బొల్లా వెంకటేష్, పడమటి శ్రీధర్ రెడ్డి, సరికొండ వెంకటేష్, శరణమ్మ, రాజ్ కుమార్, ఎం.వెంకటేష్, బస శ్రీనివాస్, కె. లక్ష్మారెడ్డి, బి. రాము, కె. పవన్, అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల నిర్మాణం నాసిరకం.... లబ్ధిదారులు ఎంపిక అవినీతిమయం.

ఎమ్మెల్యే ఉన్నత అధికారులు వచ్చి డబుల్ బెడ్ రూములను పరిశీలించాలి.

గ్రామసభల ద్వారా లబ్ధిదారులు ఎంపిక జరగాలి.

సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన సిపిఐఎం బృందం

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 9/ అక్షరం న్యూస్ :

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో అవినీతి రాజ్యమేలుతూ నాసిరకంగా నిర్మిస్తున్నారని నిర్మాణాలు పూర్తీ కాకుండానే హడావుడిగా అధికారులు పంపిణీ సిద్ధం చేయడం సరైనది కాదని గ్రామసభ ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపు చేయాలని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏం సి కాలనీలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు పాత్రికేయ బృందంతో కలిసి పరిశీలించిన పార్టీ బృందం నాసిరకంతో ఇండ్లు నిర్మించిన ఫలితంగా పగుళ్లకు గురై బీటలు వారిన గోడలను, కుంగిపోయిన ఫ్లోర్లను మీడియాకి చూపించారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే జిల్లా స్థాయి అధికారులు వచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ల వద్ద కరెంటు మీటర్లు గాని బోరు గాని లేవని ఇవి గతంలోనే చోరీకి గురి అయినాయని అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నేటికీ ఆ సమస్య పరిష్కరించలేదని నీళ్లు లేక కరెంటు లేకుండా లబ్ధిదారులు ఎలా ఉంటారని ప్రశ్నించారు. 110 ఇల్లు పూర్తి అయిన వెంటనే లబ్ధిదారుల ఎంపిక కూడా పూర్తయిందని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని పంచాయతీ పరిధిలో గ్రామసభ పెట్టి లబ్ధిదారులు ఎంపిక చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణం నాశరకం లబ్ధిదారులు ఎంపికలు అవితిమయం స్పష్టంగా కనబడుతుందని ఆయన ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ లో జరుగుతున్న ఈ అవినీతి అక్రమాలపై సిపిఐఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.

అదేవిధంగా 2017 వ సంవత్సరంలో ఎమ్మెల్యే సున్నం రాజయ్య హయాంలో ఇచ్చిన 250 ఇండ్లకు నేటికీ అధికారులు లబ్ధిదారుల పేరు మీద పట్టాలు ఇవ్వలేదని వెంటనే వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగ, ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారేల్లి సంతోష్ కుమార్,పట్టణ కమిటీ సభ్యులు ఉస్తెల జ్యోతి, కుంజ శ్రీనివాస్, ఎన్ నాగరాజు ధనకొండ రాఘవయ్య , ఎస్.అజయ్ కుమార్ ఛాట్ల శ్రీనివాస్ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సతీష్ బాబు మాజీ వార్డ్ మెంబర్ మడెం లక్ష్మి స్థానిక నాయకులు కుంజా విజయ,సున్నం ప్రవీణ్ , సాగరిక తదితరులు పాల్గొన్నారు.

జనవరి 9,10వ తేదీలలో జరిగే ముక్కోటి ఏకాదశి ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్ ప్రత్యేక సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 9 /అక్షరం న్యూస్ :

వచ్చే సంవత్సరం జనవరి 9 మరియు 10వ తేదీలలో జరిగే ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి ముందస్తు ఏర్పాట్లపై మంగళవారం పదవ తేదీ ఉదయం 11:30 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంనకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాలపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆయన అన్నారు.

అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి

మహాజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో తహశీల్దార్ కి వినతి పత్రం

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 9/ అక్షరం న్యూస్ :

అర్హులైన పేదలను గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని మహాజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం భద్రాచలం పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ 88 ఇళ్ల విషయంలో పేదలకు అన్యాయం జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా అర్హులైన పేదలకు మరోసారి అన్యాయం జరిగిందని, రాజకీయ పార్టీల, ప్రజాప్రతినిధుల చెప్పు చేతల్లో ప్రభుత్వ అధికారులు ఉంటే పేదలకు సొంత ఇంటి కలగానే మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వ అధికారులు ఏ విధంగా ఎంక్వయిరీ చేసి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులని ప్రకటన చేస్తారో బహిర్గతం చేయాలని అన్నారు. వరద ముంపు బాధితులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వడంలో మాకు ఎటువంటి అభ్యంతరం లేదు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదల పట్ల చిత్తశుద్ధి ఉంటే 250 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేసి అప్పుడు డబల్ బెడ్ రూమ్ ఇళ్ల అర్హుల లిస్టు ని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహాజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు కలుపుకొని ప్రజా పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి, జిల్లా కార్యదర్శి గద్దల కృష్ణవేణి, మహజన మహిళా సమైఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు కొచ్చర్ల కుమారి, పట్టణ నాయకులు ఎస్.కె రహిమా, అన్నావుల నిర్మలమ్మ, మేరీ, బానోత్ స్వాతి, లక్ష్మి, వేముల దుర్గ, దుబ్బల కళావతి, బుర్ర నాగలక్ష్మి, ఉష, దేవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

న్యూఢిల్లీలో జరిగే పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్ కి భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మోడెం వంశి ఎంపిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 9/ అక్షరం న్యూస్ :

డిసెంబర్ 16 నుంచి 19 వరకు న్యూఢిల్లీలో జరిగే పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు (ఇంటర్నేషనల్ గోల్డ్ మెడలిస్ట్) మోడెం వంశీ ఎంపికైనట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపవర్ లిఫ్టింగ్ జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి మాట్లాడుతూ, గతంలో మోడెం వంశీ మాల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మరియు సౌత్ ఆఫ్రికాలో జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఇండియాకు బంగారు పతకాలు సాధించడమే కాకుండా స్ట్రాంగ్ మెన్ టైటిల్ ను కూడా గెలుచుకోవడం జరిగింది.ఈ పోటీలకు ఎంపికైన మోడెం వంశీని, రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షుడు వి మల్లేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ, జీవి రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జిల్లా కోశాధికారి, మహంతి వెంకటకృష్ణాజి (సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) పట్టణంలోని పలు క్రీడా సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు అభినందించడం జరిగింది.

చిరుతపులి దాడిలో లేగదూడ మృతి

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 9/అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని తిమ్మాపూర్ గ్రామంలో చిరుతపులి సం చారం కలకలం రేపింది పొలం వద్ద కట్టేసిన లేగదూడపై చిరుత పులి దాడి చేయడంతో మృతిచెందినట్లురైతుచిమ్మసత్యనారాయణ తెలిపారు ఈ విషయమై అటవీశాఖ అ ధికారులకు ఫిర్యాదుచేయగాపశు వైద్యాధి కారులతో సోమవారం కళేబరపోస్టుమార్టం నిర్వహించారు చిరుతపులి దాడివల్లనే లేగదూడమరణించినట్లువారునిర్ధారించారు కాగా మృతిచెందిన లేగదూడకు నష్టపరి హారంచెల్లించాలని రైతు కోరుతున్నాడు చి రుత సంచారంతో స్థానికులు తీవ్ర భయాం దోళనలు చెందుతున్నారు అటవీశాఖ అధి కారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి

ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుక

ఆదర్శ రాజకీయ దిగ్గజం సోనియమ్మ

పొదెం వీరయ్య,చైర్మన్ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 9/ అక్షరం న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి, తెలంగణ అభివృద్ధికి బంగారు బాటలు వేసి, దేశంలోనే ఆదర్శ రాజకీయ దిగ్గజంగా శ్రీమతి సోనియా గాంధీ చరిత్రలో నిలిచిపోయారని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య వ్యాఖ్యానించారు. భద్రాచలంలో సోమవారం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన శ్రీమతి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ భారతదే దేశానికి గాంధీ కుటుంబం చేసిన సేవను గుర్తు చేశారు. శ్రీమతి సోనియా గాంధీ భావజాలాలను వివరించారు. ప్రధానమంత్రి పదవిని సైతం విడిచిపెట్టిన వైనాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తూ ఎన్ని ఆటంకాలు,ఎంత నష్టం జరిగిన మాట ప్రకారం నిలిచిన కాంగ్రెస్ దిగ్గజం సోనియమ్మని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీని క్రమశిక్షణతో ముందుకు నడుపుతూ సోనియమ్మ దిక్సూచిలా నిలిచిందన్నారు. భారతదేశాన్ని అగ్రదేశాల సరసన చేర్చటంలో సోనియమ్మ చూపిన చొరవ దేశ ప్రజలందరూ మర్చిపోలేరని తెలిపారు. దేశంలో భవిష్యత్తు కాంగ్రెస్ దేనిని, ఇందిరమ్మ రాజ్యం తెలంగాణలో లాగా,మళ్లీ దేశవ్యాప్తంగాచూస్తామన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో త్వరలో జరిగే గ్రామ పంచాయతీ, మండల పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ అన్ని స్థానాలను గెలుచుకుంటుందని,కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని ఆయన జోష్యం చెప్పారు. కష్టపడిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

285 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 9/ అక్షరం న్యూస్ :

భారీ ఎత్తున ఆంధ్రా నుండి తెలంగాణ మీదుగా ఛత్తీస్ ఘడ్ కు రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న ముఠా.బ్రిడ్జి చెక్ పోస్ట్ వద్ద తనిఖీ చేస్తున్న ఆపకుండా పారిపోతున్న లారీ నీ ప్రభుత్వ జూనియర్ కాలేజి వద్ద అడ్డుకుని సుమారు 285 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్ చేసిన సివిల్ సప్లయిస్ అధికారి సుంకరి శ్రీనివాస్.రేషన్ బియ్యాన్ని జీసీసీ గోడౌన్ కు తరలించి లారీని పి ఎస్ కు తరలించిన సివిల్ సప్లై అధికారి.భారీ మొత్తం లో రేషన్ బియ్యం పట్టివేత. పేద ప్రజల బియ్యం పక్క దారి పడుతున్న ఘటనలు ఎన్నో జరుగుతున్నాయి.కానీ సుమారు 285 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఇలా పెద్ద మొత్తంలో అక్రమ రవాణా చేస్తున్న ముఠా గుట్టు రట్టు చేసారు సివిల్ సప్లై అధికారులు.

ఈరోజు తెల్లవారు జామున సివిల్ సప్లై అధికారులు గోదావరి బ్రిడ్జి చెక్ పోస్ట్ వద్ద తనిఖీ లు చేస్తుండగా అనుమానాస్పదంగా వెళుతున్న ఛత్తీస్ ఘడ్ లారీని ఆపడానికి ప్రయత్నించగా డ్రైవర్ లారీ ఆపకుండా పారిపోతున్న సమయంలో వెంబడించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో లారీని అడ్డుకుని ప్రశ్నించగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలుసుకుని రేషన్ బియ్యాన్ని జిసిసి గోడౌన్ కు తరలించి కేసు నమోదు చేసి లారీ నీ .పి .ఎస్ కు తరలించిన సివిల్ సప్లై అధికారులు.రేషన్ బియ్యం విలువ సుమారు 10 లక్షలు ఉంటుంది అని అధికారులుతెలిపారు

తెలంగాణ ప్రాజెక్టు కోసం మాతంగి కాలనీని తరలించండి

జ్యోతి నగర్ ఎన్ టి పి సి డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పి సి తెలంగాణ ప్రాజెక్టును ఆనుకొని ఉన్న మాతంగి కాలనీ నీ అక్కడి నుండి తరలించి పునరావసం కల్పించాలని కార్పొరేటర్ జెట్టి జ్యోతి రమేష్ తో పాటు కాలనీవాసులు డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం మాతంగి కాలనీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ జెట్టి జ్యోతి రమేష్ మాతంగి కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు హనుమ భద్రయ్య లు మాట్లాడారు. ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్ట్ మొదటి దశ యూనిట్ల నుండి ఉత్పత్తి జరపడంతో తమ కాలనీకి దుమ్ము దూళి తొ కాలుష్యం పెరిగిపోతుందని అన్నారు కాలుష్యం వల్ల అనేకమంది అనారోగ్యాల బారిన పడుతున్నారని వాపోయారు ఇప్పటికే అనేకసార్లు యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని అన్నారు, ప్రస్తుత యూనిట్లతోపాటు తెలంగాణ రెండవ దశలో మరో మూడు యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారని దీంతో మరింత కాలుష్యం పెరిగిపోతుందని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ ప్రాజెక్టు రెండవ దశ నిర్మాణం కోసం ఈనెల 19న జరిగే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం వద్ద మాతంగి కాలనీ కుటుంబాలు అన్ని తరలివెళ్లి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని అన్నారు యాజమాన్యం తమ కాలనీ తరలించి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కూడా ఆలోచించాలని ఎన్టిపిసికి తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే ఈ విషయమై ఎన్టిపిసి యాజమాన్యంతో చర్చించాలని కోరారు.

మనస్తాపంతో విద్యార్థిని రైలు కింద పడి ఆత్మహత్య..

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో సోమవారం తీవ్ర విషాదం చోటు చేసుకుంది. తల్లి మందలించిందనే మనస్తాపంతో ఓ విద్యార్థిని రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడింది.పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా సారధి నగర్ మామిళ్లగూడెంలో నివాసం ఉండే మెడికల్ రిప్రజెంటేటివ్ కుమార్తె ఖమ్మంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో టెన్త్ చదువుతోంది. కొద్ది రోజులుగా పలు ఆరోగ్య సమస్యలు ఉండడంతో మధ్యాహ్నం వేళ పాఠశాలకు వెళ్లి పరీక్షలు రాస్తోంది.ఈ క్రమంలోనే సోమవారం మధ్యాహ్నం పాఠశాలకు వెళ్లాల్సి ఉండగా.. ఉదయం పెన్ను కొనుక్కొని వస్తానని చెప్పి ఇంటికి ఆలస్యంగా రావడంతో బాలిక తల్లి మందలించింది. దీంతో మనస్తాపానికి గురైన విద్యార్థిని క్షణికావేశంలో ఇంటి సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్పీ ఎస్ఐ భాస్కరరావు, సీఐ అంజలి తెలిపారు.

మా తెలంగాణ తల్లి సోనియమ్మ.

మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు.

సోనియమ్మ ఆశీస్సులతోనే ప్రజా పాలన.

నాయకులు కంచర్ల చంద్రశేఖర్, దేవిప్రసన్న, ఆళ్ళ మురళి, నాగా సీతారాములు, శంకర్ నాయక్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం /9 డిసెంబర్/ అక్షరం న్యూస్:

కోట్లాదిమంది తెలంగాణ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహా నాయకురాలు సోనియమ్మ అని ఆమె తెలంగాణకు తల్లి లాంటిదని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, ఐఎన్టీయూసి నాయకులు శంకర్ నాయక్ అన్నారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు జరిపారు. కేకు కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఏళ్ల తరబడి సుదీర్ఘంగా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు జరిగితే చివరకు సోనియా గాంధీ ధైర్యంతో పార్లమెంటు తలుపులను మూసి తెలంగాణ ఇచ్చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని గౌరవించి ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని తెలంగాణను పాలించడానికి దశా దిశా మార్గ నిర్దేశం చేసిన మహనీయురాలు సోనియా గాంధీ అని కొనియాడారు. తెలంగాణకు కష్టం వచ్చినా, నష్టం వచ్చినా కాంగ్రెస్ అండగా ఉంటుందని సోనియా ఓ తల్లిలా భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ బిడ్డలకు సోనియానే తల్లి అన్నారు. తెలంగాణ ప్రజల కోసం సోనియా ఆరు గ్యారంటీలను ఇచ్చి మరింత భరోసా కల్పించారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల సమిష్టి కృషి వల్లే నేడు ప్రభుత్వం పదవుల్లో ఏర్పడిందని, ఇన్నేళ్లు కార్యకర్తలు ఎన్నో కష్టాలు పడ్డారని, ఎన్నొ కేసులు ఎదుర్కొన్నారని.. కార్యకర్తలకు మాట ఇస్తున్నామని వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసిన వారికే పదవులు ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు లతో మాట్లాడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, పెదబాబు, ఐఎన్టీయూసి నాయకులు శంకర్ నాయక్, సెంట్రల్ రైల్వే బోర్డ్ సభ్యులు, కౌన్సిలర్ వై శ్రీనివాస్ రెడ్డి, తలుగు అనిల్, పరమేష్ యాదవ్, దిశ కమిటీ సభ్యులు ఆనంద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్లలో పని ఒత్తిడికి గురవుతున్న ఆపరేటర్లు

- ఎస్పి.డిసి.ఎల్ ,ఓ అండ్ ఎం ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

-టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

-సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు కేవీ. జాన్సన్ ,గౌరవ అధ్యక్షులు కోడూరి ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ డిసెంబర్.09/ అక్షరం న్యూస్:

ఎస్పి.డిసి.ఎల్ ,ఓ అండ్ ఎం లో పనిచేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఉద్ఘాటించారు. హైదరాబాద్లో సోమవారం టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యాలయం విద్యుత్ కార్మిక భవన్ నందు రాష్ట్ర అధ్యక్షులు కేవీ జాన్సన్ అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ యొక్క సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు కోడూరి ప్రకాష్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ , రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఎస్పి.డిసి.ఎల్ డిస్కం కార్యదర్శి కరెంట్ రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్స్ మునీందర్పాల్గొని విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు... ముఖ్యంగా ఈపీఎఫ్ టు జిపిఎఫ్ , ఆర్టిజన్స్ కు కన్వర్షన్ మరియు గ్రేడ్ చేంజ్ , విద్యుత్ సంస్థలలో అన్ని విభాగాలలో అదనపు పోస్ట్ ల శాంక్షన్ గురించి, సబ్ స్టేషన్లలో విధులు నిర్వహించుచున్న వారు పనిఒత్తిడికి గురి అవుతున్నందున... ప్రతి సబ్ స్టేషన్ లో నలుగురు ఆపరేటర్లు ఉండేటట్లు ప్రయత్నం చేయాలని , ఉద్యోగులు అనారోగ్య రీత్యా వివిధ సమస్యలతో హాస్పిటల్స్ లో జాయిన్ అయిన ఎడల అన్ని రకాల వ్యాధులకు క్రెడిట్ కార్డు సౌకర్యం కల్పించాలని, కొన్ని ప్రధాన హాస్పిటల్స్ వారు కొన్ని సందర్భాలలో ఉద్యోగులను అడ్మిట్ చేసుకోవడం లేదని, సభా దృష్టికి తీసుకురాగా, వీటిపై రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ కార్మికుల సమస్యల కోసం మనందరం ఐక్యంగా కలిసిమెలిసి పని చేద్దామని పిలుపునిస్తూ, భవిష్యత్తు కార్యాచరణను అతి త్వరలో ప్రకటిస్తామని తెలిపినారు. కోడూరు ప్రకాష్ మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా సంఘ అభివృద్ధి కొరకు నాకు సహాయ, సహకారాలు అందించిన అందరూ కూడా భవిష్యత్తులో నూతన రాష్ట్ర కార్యవర్గానికి మీ చేయూత అందించాలని మీ సమస్యల పరిష్కారం కొరకు నూతన కార్యవర్గం ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపినారు. ఈ సమావేశంలో రమేష్ బాబు,సీనియర్ అడిషనల్ జనరల్ సెక్రటరీ ఊదర గోపాలరావు ,జెన్కో కంపెనీ అధ్యక్షులు ఈ. రఘోత్తం, ట్రాన్స్కో కంపెనీ కార్యదర్శి పి రాములు, ఎన్. పి.డిసిఎల్ కంపెనీ అధ్యక్ష, కార్యదర్శులు అజీజ్ ,ప్రభాకర్ మరియు జి. నరేంద్రపాల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రీజినల్ కార్యవర్గ సభ్యులు, డివిజన్ కార్యవర్గ సభ్యులు ఆర్టిజన్ నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో మంచిర్యాల జిల్లాలో పనిచేస్తున్న నాయకులు కొంకా శ్రీనివాస్ ఎస్. ఎల్.ఐ బి. దామోదర్ రాజు మరియు సి. హెచ్. లక్ష్మణ్ , యూనియన్ లో చేరినారు .వారికి రాష్ట్ర నాయకులు యూనియన్ మెంబర్షిప్ ఇచ్చి యూనియన్ లోకి సాదర స్వాగతం పలికినారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా నాయకులు నరసయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ కు జ్ఞాపికను అందించి ఘనంగా సన్మానించారు.

సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)డిసెంబరు09: స్టేషన్ ఘనాపూర్ డివిజన్ కేంద్రంలో ఈ నెల 27.28 తేదీలలో జరిగే సీపీఎం జిల్లా మహాసభలకు కార్యకర్తలతో పాటు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పొదల నాగరాజు అన్నారు. మండలంలోని ఖిలాషాపూర్ సోమవారం జరిగిన సీపీఎం గ్రామ కమిటీ సమావేశానికి గొలన కొండ చక్రపాణి అధ్యక్షత వహించగా నాగరాజు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, హామీలను సకాలంలో అమలు చేయని పక్షంలో ప్రజలను ఏకం చేసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, సీనియర్ నాయకుడు బీమగోని చంద్రయ్య. శాగ యాదగిరి, ఎస్.రవి, బక్క ఎల్లయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎంఈఓ కి వినతి పత్రం

కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 9 అక్షరం న్యూస్:
మండలంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ కలిసి సమ్మె చేయాలని ఎంఈఓ కు వినతిపత్రం ందజేశారు. ఈనెల డిసెంబర్ 10వ తేదీ న తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిమాండ్ల సాధనకు నిరవధిక సమ్మెకు వెళ్ళుటకు ఎంఈఓ మహేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో మండలంలోని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు పిటిఐలు కె స్వామి, ఎ దుర్గాప్రసాద్, బి దేవదాస్, మండల అధ్యక్షులు సీసీఓ ఎస్ రమేష్, ఎం ఐ ఎస్ మహేష్, కోఆర్డినేటర్ జె రమేష్, కేజీబీవీ రాష్ట్ర కార్యదర్శి కె సంధ్యారాణి, సీఆర్పీలు కె చందర్, కె చంద్రకళ, కె కుమారస్వామి లు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం...

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)
చంద్రుగొండ మండలం బీఆర్ఎస్ నాయకుడు దారా రత్నాకర్ రావు కుమార్తె వివాహ రిసెప్షన్ ఆదివారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ రిసెప్షన్ వేడుకకు పలువురు జిల్లా నాయకులు, ప్రముఖులు, స్నేహితులు, బంధువులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

డిడిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 9.
డిడి పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్, జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ లు డిమాండ్ చేశారు. సోమవారం ఐటీడీఏ ఏటూరు నాగారం పిఓ చిత్ర మిశ్రా ను వారు కలిసి కలిసి మానుకోటలో గిరిజనుల సమస్యలు, పోడు భూముల సమస్యలు మరియు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు లలో తరచుగా జరుగుతున్నటువంటి సంఘటనలపై సమగ్రమైన విచారణలు చేపించి బాధ్యులైన హాస్టల్ వార్డెన్లను, ఏటిడిఓ భాస్కరరావును, డిడి సైదా నాయక్ లను సస్పెండ్ చేయాలని వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలోని గూడూరు మండల కేంద్రంలోని ఆశ్రమ బాలుర పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న రిత్విక్ అనే విద్యార్థిని కొంతమంది సీనియర్లు ఇబ్బందులు గురి చేయడం వలన అతను గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. గతంలో చాలా సార్లు సీనియర్ విద్యార్థులు తనకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని హాస్టల్ వార్డెన్ కు తెలియజేసిన కూడా పట్టించుకోలేదు. అదేవిధంగా హాస్టల్ వార్డెన్ సమయపాలన పాటించకుండా, విద్యార్థులకు అందుబాటులో లేకుండా, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించకుండా అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. అదేవిధంగా గత పది రోజుల నుండి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి బాలికల ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో గుర్తు తెలియని వ్యక్తులు హాస్టల్లో ప్రవేశించి విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో విద్యార్థినిలు భయభ్రాంతులకు గురికాగా అట్టి సంఘటనలను తరచుగా పత్రికలలో వస్తున్న కూడా సంబంధిత వార్డెన్ పైన డిడి సైదా నాయక్ ఎటువంటి చర్యలు కానీ హాస్టల్లో పర్యవేక్షణలో కానీ చేయడం లేదు.

కేవలం హాస్టల్ వార్డెన్లు ఇచ్చే కమిషన్లకు కక్కృతి పడి వార్డెన్ లపై, ఏటీడీఓ భాస్కర్ రావు పై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. అదేవిధంగా గత ఆరు నెలల క్రితం సాధారణ బదిలీలలో ట్రాన్స్ఫర్ అయిన కూడా కొంతమంది ఉపాధ్యాయులు వారికి ట్రాన్స్ఫర్ అయిన ప్రదేశాలకు ఇప్పటివరకు వెళ్లడం లేదు. వారి వద్ద నుండి డిడి సైదా నాయక్ లక్ష లలో డబ్బులు తీసుకున్నందున వారికి ఏమీ అనడం లేదు. అదేవిధంగా మానుకోటలో ఉన్నటువంటి గిరిజన సమస్యల పట్ల గాని, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాదారు పాస్ పుస్తకాల విషయంలో గాని, ఫారెస్ట్ భూములకు వ్యవసాయ రుణాలు ఇప్పించడంలో గాని విఫలం అవుతున్నాడు. ప్రజలకు అందుబాటులో ఉండకుండా కేవలం డబ్బులు సంపాదన ధ్యేయంగా పెట్టుకొని కాలం వెళ్ళతీసుకుంటున్నాడు. గిరిజన ప్రజలు గాని, సంఘ నాయకులు గాని, మీడియా ప్రతినిధులు గాని పై వాటికి సంబంధించిన వివరణలు కోరితే డిడి సైదా నాయక్ నా ఆరోగ్యం బాగాలేదు, నాకు హార్ట్ ఎటాక్ వచ్చి ఉన్నది. నాకు ఇంతకు ముందే స్టంట్ పడ్డది అనే సమాధానాలు చెబుతున్నాడు. ఇటువంటి ఆరోగ్యం సహకరించని డిడి హోదాలో ఉన్న సైదా నాయక్ అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో గిరిజనుల సమస్యల పట్ల విద్యార్థుల సమస్యలు పట్ల పరిష్కరించని డిడి సైదా నాయక్ అవసరం లేదని పిఓ ను కోరారు. అదేవిధంగా పై వారి అందరిపై సమగ్రమైన విచారణలు చేపించి బాధ్యులైన పై వారందరినీ శాఖాపరమైన చర్యలు తీసుకొని కోరారు.

కమాన్ పూర్ లో చోరీ 11 తులాల బంగారం దొంగతనం

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 09 అక్షరం న్యూస్:
కమాన్ పూర్ మండల కేంద్రంలో బిల్లా రాజయ్య ఇంట్లో చోరీ జరగగా దొంగలు 11 తులాల బంగారం 80 తులాల వెండి తోపాటు 28 వేల రూపాయల నగదును దొంగలు తస్కరించారు. పక్షం రోజులు గడవకముందే కమాన్ పూర్ మండల కేంద్రంలో మళ్లీ చోరీ జరిగింది. కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోస్టు ఆఫీస్ వీధిలో గల బిల్లా రాజయ్య ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పాడ్డారు. నవంబర్ 27న హైదరాబాద్ లో ఉంటున్న కుమారుడు ఇంటికి వెళ్లారు. ఆదివారం రాత్రి 9:30 గంటలకు ఇంటికి చేరుకొని ఇంటి ముందు గెట్ తీసి ఇంట్లోకి వెళ్ళగానే ఇంటి తలుపులకు గల తాళం.. పగల గొట్టబడి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగ ఇంట్లో బెడ్ రూమ్ తాళం పగలగొట్టి ఉండడంతో పాటు బీరువా పగలగొట్టి అందులోని బట్టలు బట్టలు బయట పడేసే ఉన్నాయి. బీరువాలో దాచుకున్న 11 తులాల బంగారం, 80 తులాల వెండి, రూ, 30 వేల నగదు దొంగిలించుక పోయారని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు గోదావరి ఖని టూ టౌన్ సీ. ఐ నక్క ప్రసాద్ రావు, కమాన్ పూర్ ఎస్. ఐ కొట్టె ప్రసాద్ లు పోలీస్ సిబ్బంది తో ఇంట్లో ఇంటి పరిసరాలను పరిశీలించారు. అలాగే జాగిలాలను తీసుకువచ్చి పరిశీలించారు. ఫింగర్ ప్రింట్స్ తీసి పంపించారు. 15 రోజుల క్రితం సాగి అంజలి ఇంట్లో చోరీ జరిగింది. ఒకే వాడలో రెండు దొంగతనాలు జరగడంతో చర్చనీయాంశంగా మారింది.

ఘనంగా సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 09 అక్షరం న్యూస్
సోనియా గాంధీ 79వ జన్మదిన పురస్కరించుకొని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా చౌరస్తా వద్ద సోనియా గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి పండుగ వాతావరణం నెలకొల్పారు ఈ సందర్భంగా పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ టిపిసిసి కార్యదర్శి భూషణ వేణి రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తెలంగాణ స్ఫూర్తి ప్రదాత సోనియాగాంధీ అని అలాగే సోనియా గాంధీ ఏఐసీసీ అధ్యక్షురాలుగా ఉన్న కాలంలోనే రెండుసార్లు దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప మహనీయురాలని అలాగే ఆరోజు తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది విద్యార్థులు బలిదానం అవుతుంటే తెలంగాణ ప్రజల ఆవేదనను గుర్తించి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ తుడుచుకబోతుంది అని తెలిసినా కూడా తెలంగాణ ప్రజల ఆకాంక్షను డిసెంబర్ 9న పుట్టినరోజు నాడు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి గొప్ప మనసును చాటుకున్నారని పేర్కొన్నారు అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కొరకై తెలంగాణ ప్రజలకు అభివృద్ధి పథంలో నడవడానికి ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టి పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయడానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని అన్నారు సోనియా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకుపోతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని రాబోయే రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదలకు బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు అలాగే సోనియా గాంధీ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ దేశ సేవలో ముందుండాలని వారన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్ తూముల సుభాష్ ప పుష్పకళ శ్రీమాన్ పైడా పద్మా రవి మాజీ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొలిపాక శోభ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల సంతోష్ తిరుమల రావు కాజా హాకిం దేవరకొండ రాజు మానుపాటి రవి సర్వర్ నదీ పలువురు పాల్గొన్నారు

తెలంగాణ దశను మార్చిన రోజు డిసెంబర్ 9

కెసిఆర్ దీక్ష ఫలించిన రోజు డిసెంబర్ 9 – మాజీ ఎంపీ నామ..

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆరున్నర దశాబ్దలుగా అనేక దశల్లో జరిగిన పోరాటంలో స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకోవాలని చేసిన ప్రయత్నాల్లో భాగంగా తెలంగాణ ఉద్యమ నేత, స్వరాష్ట్ర సాధకుడు కెసిఆర్ దీక్షఫలించిన రోజు డిసెంబర్,9 అని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి.. స్వరాష్ట్ర స్వప్నం సాకారం కోసం "తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో" అంటూ నినాదంతో మలి దశ ఉద్యమాన్ని కెసిఆర్ పతాక స్థాయిగా తీసుకువెళ్లిన్నారని నామ తెలిపారు. నాడు 15 వ లోక్ సభ లో టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత గా వున్నా తాను పార్లమెంట్ లో జరిగిన బిఎసి మీటింగ్ లో తెలంగాణ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని మాట్లాడటం జరిగిందన్నారు. దీక్ష పూనిన కెసిఆర్ నిమ్స్ హాస్పిటల్ లో చావు బతుకుల్లో వున్నారని బిఎసి మీటింగ్ లో ప్రస్తావించడంతో పాటు పార్లమెంట్ లో మాట్లాడటం జరిగిందన్నారు. ఆ సమయంలో బీజేపీ తరుపున స్వర్గీయ సుష్మా స్వరాజ్, కాంగ్రెస్ పార్టీ తరుపున పొన్నం ప్రభాకర్, టీడీపీ నుండి రమేష్ రాథోడ్ కూడా నాడు ఎంపీలు గా ఉన్నారన్నారు. వెనుకబడిన తెలంగాణ ప్రాంతం అభివృద్ధి, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమించడం తో పాటు తెలంగాణ కు జరుగుతున్న అన్యాయం గురించి పార్లమెంట్ లో మాట్లాడుతూ తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టాలని నామ పార్లమెంట్ ను స్థంభింపజేసమన్నారు. అంతే కాకుండా నాడు స్పీకర్ ఫార్మాట్ లో తాను, కెసిఆర్ కూడా రాజీనామా పత్రం అందజేసిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేసారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు నాడు తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు, అమరులు నిరంతరం తమ వాణి వినిపించారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు ఉపందుకోవడంతో పాటు గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రజలను కదిలించి, ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రం సాధించామన్నారు. తెలంగాణ బిల్లు లోక్ సభ లో ప్రవేశ పెట్టినప్పుడు తాను స్వరాష్ట్ర సాధన కొరకు తెలంగాణ రైతు బిడ్డగా తొలి ఓటు వేయడం జరిగిందన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావమైందన్నారు. నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యావత్ తెలంగాణ పోరాడడం జరిగిందన్నారు. కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా ప్రాణాలకు తెగించి తెలంగాణ తెచ్చిందని, ఆనాటి కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తి, అమరుల త్యాగం నేటి తెలంగాణ సమాజం మరువరాదన్నారు.

6వ జాతీయ సీనియర్ సిటిజన్ ఓపెన్ ఛాంపియన్షిప్ లో 2 గోల్డ్ మెడల్ సాధించిన మనోహర్ రావు

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
సికింద్రాబాద్లో ఈనెల 8న జరిగిన ఆరవ జాతీయ సీనియర్ సిటిజన్స్ ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీలలో పెద్దపల్లికి చెందిన టీ మనోహర్రావు రెండు బంగారు పథకాలు సాధించారు. 60 ఏళ్ల విభాగంలో లాంగ్ జంప్ హేమర్త్రోలో ఆయన ప్రథమ స్థానంలో నిలిచి పథకాలు కైవసం చేసుకున్నారు. ప్రతి ఏటా సీనియర్ సిటిజెన్ పోటీలలో అనేక విభాగాల్లో రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధిస్తున్న మనోహర్రావు మరోసారి తన సత్తా చాటారు. ఆయన బంగారు పతకాలు సాధించడం పట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు మంగళపల్లి రామ్ నారాయణ హర్షం వ్యక్తం చేశారు.

బయాలజికల్ టాలెంట్ టెస్ట్ లో విద్యార్థుల ప్రతిభ

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 09 అక్షరం న్యూస్:
కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ బయాలజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ ను మండల బాధ్యులు టి శంకర్ జి మల్లేష్ ల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించడం జరిగింది. ఇట్టి టాలెంట్ టెస్ట్ లో మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల రొంపి కుంట జిల్లా పరిషత్ పాఠశాల జూలపల్లి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ నిలిచిన ఆర్ (శ్రీ వేణి కమాన్ పూర్ పాఠశాల) ద్వితీయ స్థానంలో (వి వరుణ్ జిల్లా పరిషత్ పాఠశాల జూలపల్లి) లకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధికి మూలం సైన్స్ అని ఇటువంటి సైన్స్ టాలెంట్ టెస్ట్ ల ద్వారా పిల్లలకు సైన్స్ పట్ల అభిరుచిని కలిగించి సైన్స్ ప్రాముఖ్యతను తెలుసుకొనేలా మరియు నూతన ఆవిష్కరణలను కనుగొనేలా తయారు చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు సరళ జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు పరిమళాదేవి శిరోమణి ఉపాధ్యాయులు ఈశ్వరరావు సతీష్ నంబయ్య మల్లేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పెంచికల్ పేట్ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడికి షోకాజ్ నోటీస్..!

రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 09 అక్షర న్యూస్:
కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గా కొనసాగుతున్న ఇరుగురాల శేఖర్ కు ఆ పార్టీ మండల అధ్యక్షులు వైనాల రాజు సోమవారం షోకాజ్ నోటీసును కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి శేఖర్ పై ఎందుకు అకారణంగా చేయి వేసుకొన్నారు. ఈ విషయం కాంగ్రెస్ పెద్దల దృష్టికి వెళ్ళింది. వారి ఆదేశాల మేరకు ఎందుకు పెంచికల్ పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నుండి తొలిగించవద్దో వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఇందుకు సంబందించిన వివరణ 24 గంటల్లో ఇవ్వాలని, లేని యెడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని నోటీసులో వెల్లడించారు.

ఎలాంటి మినహాయింపు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలి..

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కి వినతి ..
రుణమాఫీ పూర్తి చేసేవరకు పోరుబాట ..
ఖమ్మం జిల్లా నుంచి రైతులు అందరు ముఖ్యమంత్రి కి లేఖలు, అధికారులకు వినతి పత్రాలు పంపాలి..
తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

ఖమ్మం/ వైరా డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

కొణిజర్ల:– రాష్ట్ర ప్రభుత్వం ఏలాంటి మినహాయింపు లేకుండా బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు లోపు రుణమాఫీ చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం కొణిజర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ నాలుగు విడతలు రుణమాఫీ లో ఏబై శాతం కూడా ఖమ్మం జిల్లా లో రైతు రుణమాఫీ కాలేదు అని బొంతు రాంబాబు అన్నారు. రైతు రుణమాఫీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా రైతులు ముఖ్యమంత్రి కి లేఖలు వ్రాయడం తో పాటు, అధికారులు, ప్రజాప్రతినిధులు కు వినతి పత్రాలు అందించాలి అని కోరారు. ఖమ్మం జిల్లాలో లక్ష మంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదని అన్నారు,లక్ష రూపాయలు లోపు బ్యాంకు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ పూర్తి చేయకుండా నే రెండు లక్షల రూపాయలు లోపు రైతు రుణమాఫీ పూర్తి అయింది అని ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించడం వాస్తవాలు మరుగున పేర్చే ప్రయత్నం అన్నారు, ఆర్థిక,వ్యవసాయ శాఖ మంత్రుల స్వంత జిల్లాలో రుణమాఫీ నలబై శాతం ఉంటే ఇతర జిల్లాల్లో రైతుల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాలని సూచించారు, బ్యాంకు లో పంట రుణం ఉండి మరణించిన రైతులకు, గతం లో పట్టాదార్ పాస్ పుస్తకం ఉండి తాజాగా పట్టాదారు పాస్ పుస్తకం లేని రైతులకు రుణమాఫీ చేయడం లేదని ఏలాంటి మినహాయింపు లేకుండా రైతుల వ్యవసాయ రుణాలు రెండు లక్షల రూపాయలు వరకు మాఫీ చేయాలి అని డిమాండ్ చేశారు . రైతు రుణమాఫీ పూర్తి చేసేవరకు పోరుబాట కొనసాగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, జిల్లా కమిటీ సభ్యులు చెరకు మల్లి కుటుంబరావు, మండల కార్యదర్శి ఎర్రమల మాధవరెడ్డి, గోపవరం సోసైటి డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య,చల్లా నారాయణ, ఎస్ కె అఫ్జల్, వద్దే శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

26వ వార్డులో ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 09 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలోని 26వ వార్డులో గల మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుక్క సౌజన్య ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ఏఐసిసి ప్రెసిడెంట్ సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని వేడుకలు జరుపుకున్నారు వార్డ్ ప్రజల మధ్యలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు కుక్క సౌజన్య మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల 60 సంవత్సరాల ఆకాంక్ష నెరవేర్చిన సోనియా గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా పెద్దపల్లి ప్రజల తరపున 26వ వార్డు ప్రజల తరపున అభినందనలు తెలియజేయడం జరిగింది అలాగే పెద్దపల్లి జిల్లాకు సంవత్సర కాలంలో 1000 కోట్ల నిధులు తీసుకొచ్చిన ఎమ్మెల్యే విజయరమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు వివిధ రకాల అభివృద్ధి పనులకు సంవత్సర కాలంలో పెద్దపల్లి జిల్లాకు తీసుకొచ్చినందుకు మరియు పెద్దపెల్లి ప్రజలు చిరకాల వాంఛ పెద్దపల్లి బస్ డిపో మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 26వ వార్డ్ ప్రజలు కాంతమ్మ సరోజ రజిత లక్ష్మి నీలమ్మ భూమామ్మ అచ్చమ్మ శంకరమ్మ శ్రావణ్ విజయ్ నరేందర్ శంకర్ రాజు సుమన్ గిరి శేఖర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

ఋణ మాపి కానీ రైతులకు వెంటనే ఋణ మాపి చేయాలి..

కనీసం వేసంగి పంటకు రైతు భరోసా ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కి రైతులు పోస్ట్ కార్డ్స రాసి –పోస్ట్ కార్డ్స ఉద్యమం..

ఖమ్మం/ వైరా డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

సోమవారం చిరుమర్రి గ్రామం లో తెలంగాణా రైతు సంఘం ఆధ్వర్యంలో ఋణ మాపి కానీ రైతులకు వెంటనే ఋణ మాపి చేయాలని కనీసం వేసంగి పంటకు రైతు భరోసా ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కి రైతులు పోస్ట్ కార్డ్స రాసి పంపడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతు సంఘం మండల కార్యదర్శి కోలేటి ఉపేందర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పిన ఆరు గేరంటీ లు అమలు చేయాలని అందులో భాగంగా ఋణమాపి ప్రభుత్వం చెపుతున్న లెక్కల ప్రకారం ఋణ మాపి పూర్తి కాలేదు అని మా గ్రామం లో సర్వే చేస్తే వచ్చిన దానికంటే రావాల్సింది ఐదు రేట్లు ఉంది అని మరి ముఖ్య మంత్రి గారు చెప్పిన లెక్కలు తప్పా లేకపోతే ఏమైనా స్కాం జరిగిందా అని అనుమానం గా ఉన్నదని కాబట్టి సరియైన లెక్కలు తీసుకొని ప్రతి రైతుకు ఋణ మాపి చేయాలనీ అలాగే రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమం లో నాయకులు సామినేని రామారావు నాగేశ్వరావు బండి శేఖర్ చావగాని మాధవరావు ఉన్నాంకోటేశ్వరరావు జంపాల జగన్ మోహన్ రావు తుమ్మల పల్లి వెంకటేశ్వర్లు సామినేని మంగయ్యసుధాకర్ బండి లక్మినారాయన మల్లెల వెంకటేశ్వర్లు ముక్క బుసయ్య మండేపూడి వెంకటి ఇనప గోవిందు దోమల వెంకయ్య పల్లపాటి వెంకటేశ్వర్లు మరీదు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వాలు.

మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 9.

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం పార్టీ టు టౌన్ కార్యదర్శి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. సోమవారం పట్టణం లోని పలు వార్డుల్లో సిపిఎం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో హేమ నాయక్ అధ్యక్షతన ఇంటింటికి సిపిఎం పార్టీ బృందం సమస్యలను అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పాలు వార్డుల లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మున్సిపాలిటీ లో నీ 36వార్డుల్లో ఉపాధి హామీ పథకం లేక ప్రజలకు పనులు దొరకక వేలాది మంది పచేసుకోవడానికి పనులు దొరకక రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు వలసవెళ్తున్నారని అన్నారు. వార్డుల్లో సైడ్ డ్రైనేజి వ్యవస్థ చాలా అధ్వానంగా ఉన్నదని అన్నారు. విధి దీపాలు వెలుగక విష సర్పాలు, క్రిమి కీటకాలకు భయంతో ప్రజలు జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భయం భయం గా పురుగులతో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా ప్రతినిధి బృందం ఆ ఆ వార్డులోని ప్రజలతో సమస్యలు పరిష్కారానికై సంబంధించిన అధికారుల కార్యాలయం ముందు సమస్యల పరిష్కారానికై ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం టూ టౌన్ కమిటీ సభ్యులు మందుల మహేందర్, నక్క సైదులు, లాలయ్య, భూక్యా రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ..

ఖమ్మం/ వైరా డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

వైరా:– స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గల షారోన్ మినిస్ట్రీ చర్చి నందు 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వైరా పాస్టర్స్%డ% ఇవాంజలిస్ట్స్ అధ్యక్షుడు బి. స్టీవెన్ ప్రేమ్ సన్ మాట్లాడుతూ ప్రేమ శాంతి సంతోషాలకు చిహ్నం క్రిస్మస్ పండుగ అన్నారు. యేసయ్యకు మహిమకరంగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. మానవుల పాప పరిహార నిమిత్తం ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చాడని ప్రతి ఒక్కరూ బైబిల్ గ్రంథంలో అంశాలను చదివి వాటిని పాటించాలన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ కమిటీ గౌరవాధ్యక్షులు చిలక చిన్న కోటయ్య,మోదుగు యెహోషువ,అజరయ్య,వైస్ ప్రెసిడెంట్ మోదుగు వినోద్ కుమార్,ట్రెజరర్ రూపస్ బాబు,జాయింట్ సెక్రెటరీ కన్నెగంటి యెషయా మండల పాస్టర్లు పాల్గొన్నారు.

బిజెపి బూత్ అధ్యక్షులుగా వెంకటేష్

హుస్నాబాద్ /సిద్దిపేట 09(అక్షరం న్యూస్)

అక్కనపేట మండలం గౌరవెల్లి గ్రామ భారతీయ జనతా పార్టీ 47వ బూత్ అధ్యక్షుడుగా కులకాని వెంకటేష్ నూతనంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో బిజెపి అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని అన్నారు. రాబోవు రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. దేశ భవిష్యత్తును కాపాడేది బిజెపి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళ్లాలంటే బిజెపిని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

గంగారం మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో తల్లి సోనియమ్మ గారి జన్మదిన వేడుకలు ఘనంగా

కేక్ కట్ చేసి,శుభాకాంక్షలు తెలియజేసిన మండల నాయకులు

మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు గారు ఆధ్వర్యంలో వేడుక

మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 9(అక్షరం న్యూస్)

గంగారం మండలం లోని తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ–శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్గ దనసరి. అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు, ములుగు (నియోజకవర్గ) జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సూచనలమేరకుఈరోజు గంగారం మండల కేంద్రంలో తల్లి సోనియమ్మ గారి 78వ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు మనం సంబరాలు జరుపుకుంటున్నాం అంటే ఇది తెలంగాణ ప్రదాత అయినా సోనియా గాంధీ గారి వల్లనే,మనం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసుకుని సంబరాలు జరుకుంటున్నాము. 60 ఏండ్ల నాటి కలనుసహకరంచేసి,ఎంతో మంది ఆత్మ బలిదానాలకు నిదర్శనంగా తెలంగాణను ప్రకటించారుఅలాగే,ఎన్నో పథకాలను ఏర్పాటుచేసి,పేదవారికి ఉపాధిహామీ పథకాలను అందించారు. ప్రతి ఒక్కరూ మాట్లాడే అవకాశం,హక్కు ఉండాలని సమాచార హక్కు చట్టాన్ని కూడా అమలుపరచిన గొప్ప నాయకురాలుగా పేరుగాంచింది అని చెప్పారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వైస్ ఎంపీపీ సర్పంచులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు ప్రజాప్రతినిధులు మండల అనుబంధసంఘాల అధ్యక్షులు గ్రామకమిటీ అధ్యక్షులు,పత్రికా మీడియా సోదరులు మరియు నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఎలిమెంటరీ విద్యలో డిప్లొమా పరీక్షా హాల్ టికెట్ లు డౌన్లోడ్ చేసుకోవాలి....

– జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 9(అక్షరంన్యూస్)

ఎలిమెంటరీ విద్యలో డిప్లొమా ప్రథమ సంవత్సరం పరీక్షలకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ హాల్ టికెట్లను వెబ్ సైట్ www.bse.telangana.gov.in% నుండి డౌన్లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 18 నుండి 24 వరకు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయని విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఎం.పీ.డీ.వో కు వినతి పత్రం.

సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 9, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలం పంచాయతి కార్యదర్శులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎం.పీ.డీ.వో దివ్యదర్శన్ రావుకు వినతిపత్రం అందచేశారు. పంచాయతి కార్యదర్శులు క్షేత్రస్థాయి విధి నిర్వాహణలో అనేక సమస్యలను ఎదుర్కొంటు ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీల్లో నిధుల సమస్యతో పాటు తీవ్రమైన పనిభారంతో ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పంచాయతీ కార్యదర్శులను ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో నుండి మినహాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు కంకణాల రాజేష్ కుమార్, రమేష్, రణధీర్ మంగారెడ్డి, రాధ, అనిత మౌనిక ఆసియా హేమలత పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్..

ఖమ్మం/వైరా డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

వైరా మండలం కొండగూడెం గ్రామంలో సుమారు 20 మంది అయ్యప్ప స్వాములు మాలాధారణ చేసి సోమవారం అయ్యప్ప కొండకు వెళ్లేటందుకు ప్రయాణమైన వారికి గ్రామ మాజీ సర్పంచ్ పగడవరకు విజయలక్ష్మి తన ఆధ్వర్యంలో స్వాముల ఇరుముడి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పాలుపంచుకున్నారు. ఇరుముడి కార్యక్రమం విజయవంతం కావడంతో స్వాములను అయ్యప్ప కొండకు బయలుదేరించేందుకు గ్రామస్తులు కుటుంబ సభ్యులు అందరూ కలిసి స్వామియే శరణమయ్యప్ప అంటూ గ్రామం నుండి గ్రామ శివారు వరకు వారిని సాగనంపారు. ఈ కార్యక్రమంలో దొంతబోయిన వీరభద్రం దొంతబోయిన ఎల్లయ్య చంపసాల నాగేశ్వరరావు, గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ తెలంగాణ భవన్ లో సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న...

ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి.

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ 78వ జన్మదినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్ కుమార్ రెడ్డి లతో కలిసి కేక్ కట్ చేశారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేర్చేలా సోనియమ్మ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని ఈ సందర్భంగా అన్నారు. ఆమె నిండు నూరేళ్లు.. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు.

సొంతింటి కలను నిజం చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి ఎప్పటికీ రుణపడి ఉంటాం.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు..

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జంగాలపల్లి లో నిర్మించిన 630 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఆదేశాలతో లక్కీ లాటరీ పద్ధతి ద్వారా లబ్ధిదారులకు కేటాయించడంతో లబ్ధిదారులు సంబరాలు చేసుకున్నారు. గత ఐదారు సంవత్సరాలుగా అదిగో ఇదిగో అంటున్న ఇల్లు ఎట్టకేలకు తమకు దక్కడంతో వారు ఎమ్మెల్యే క కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా పురస్కరించుకొని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తమ సొంతింటి కలను నెరవేర్చిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, ఆనందోత్సవాల నడుమ టపాసులు కాల్చుకొని, ఒకరినొకరు స్వీట్లు తినిపించుకొని, కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటి బాలరాజు, కార్పొరేటర్ ఎండి.ముస్తఫా నాయకులు గట్ల రమేష్, దూళికట్ట సతీష్, మోయిద్ సన్నీ గార్లతో పాటు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులకుస్వీట్లు తినిపిస్తూకృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది...ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పలువురు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులు మాట్లాడుతూ,ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న మాకు,ఎన్నికలవేళ ఇచ్చిన మాటకు కట్టుబడిన గౌరవ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడంతో మేమెంతో సంతోషపడుతూ వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామని,వారు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో రాజకీయంగా వారికి మద్దతుగా ఉంటూ వారికి కృతజ్ఞత తెలియజేస్తున్నామని,ఒక మా డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు కాకుండా రామగుండం నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ఎలాంటి అవినీతి పాలనకు తావు లేకుండా రామగుండం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారిపై కొంతమంది బీఆర్ఎస్ నాయకులు ఇష్టమొచ్చినట్టు పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారు,దాదాపుగా పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఏ ఒక్కరోజు కూడా మాకు ఇల్లులు కేటాయించాలనే సోయి లేకుండా, రామగుండం ని అవినీతి,అక్రమ దందాలకు, బొందల గడ్డకు కేరాఫ్ గా నిలిచేలా చేసినారు,టిఆర్ఎస్ నాయకుల సమయంలో ఆర్ఎఫ్సిఎల్ లో ఉద్యోగాలు పెట్టిస్తామని ఎంతోమంది నిరుద్యోగ యువకుల నుండి లక్షల రూపాయలు వసూలు చేసి వాళ్లకు ఉద్యోగాలు, డబ్బులు ఇవ్వకుండా మోసం చేసి ముంజ హరీష్ గౌడ్ అనే యువకుడి చావుకు కారణమైన వారి కుటుంబానికి పెద్దదిక్కు లేకుండా చేసినఈ నాయకులు, ఈరోజు రామగుండంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగితే జీర్ణించుకోలేక, రామగుండం నియోజకవర్గ ప్రజలు ఆనందంతో ఉంటే తట్టుకోలేక అభివృద్ధి పాలన చేస్తున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారు ఇకనైనా వారు గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై బిఆర్ఎస్ నాయకులు పిచ్చిపిచ్చి మాటలు మానుకోకుంటే మేమే వారికి తగిన బుద్ధి చెప్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామని అన్నారు.

గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ కొలిపాక సుజాత, నాయకులు దిటి బాలరాజు, గట్ల రమేష్, హాజరై సోనియా గాంధీ జన్మదిన కేకును వారి చేతుల మీద కట్ చేసి జన్మదిన వేడుకల్లో ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ..... నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణకు దేవత అని కొనియాడారు. తెలంగాణ సాధన కోసం జరుగుతున్న పోరాటంలో అనేక మంది త్యాగాలు, ప్రాణ త్యాగాలు గమనించి, చలించిపోయి, తెలంగాణ రాష్ట్రం ఇస్తానని ప్రకటించి, ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చి మాట నిలబెట్టుకున్న దేవత అని తెలిపారు. ఆమెకు ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా పదవి త్యాగం చేసి ప్రధాన మంత్రిగా మన్మోహన్ సింగ్ కు అవకాశం ఇచ్చి గొప్ప నేత్రి సోనియా గాంధీ అని అన్నారు. గత సంవత్సరం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీ పథకాల హామి నెరవేర్చడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, దాని అనుబంధ సంఘాల నాయకులు ఎండి ముస్తఫా, సుతారి లక్ష్మన్ బాబు, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, బొమ్మక రాజేష్, రాచకొండా కోటేష్, తాళ్లపెల్లి యుగేందర్, సాంబ మూర్తి, దూళికట్ట సతీష్, కౌటమ్ సతీష్, ఆడెపు రవి, సన్నీ, గడ్డం శేఖర్, పంజా శ్రీనివాస్, బొంతల లచ్చన్న, మీసాల సతీష్, రాజి రెడ్డి, భూషణ్, ఇండ్ల ఓదెలు, కుంట సది, పరుపాక శంకర్, మద్దెల శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్, రాము, తిరుపతి రెడ్డి, బెండ్రెమ్ రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గడ్డం సతీష్, అరిఫ్, రామ స్వామి, అశోక్ లతోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష ను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్

కొడకండ్ల,డిసెంబర్09(అక్షరం న్యూస్):

పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం సోమవారం రోజున కొడకండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో కేక్ కట్ చేసి సోనీయా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ కోట్లాది ప్రజల స్వరాష్ట్ర కల సాకారం చేసిన సోనీయమ్మా,తెలంగాణ రాష్ట్ర నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి అని అన్నారు.పేదవాడు మూడు పూటలా అన్నం తినాలని ఉపాధి హామీ పథకం తెచ్చిన గొప్ప నాయకురాలు,ప్రశ్నించే తత్వం బతికి ఉండాలని సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చిన ధీరురాలు అని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మరియు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశ స్విని రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాల అభివృద్ధిలో ముందుకు సాగుతూ హామీలన్నీ నెరవేరు స్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు,నియోజక వర్గం యూత్ నాయకులు, మండల యూత్ నాయకులు,ఏఎమ్ సి డైరెక్టర్లు,మహిళ నాయకులు,సోషల్ మీడియా నాయకులు,మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన వరంగల్ రోటరీ క్లబ్

కొడకండ్ల,డిసెంబర్09(అక్షరం న్యూస్):

జడ్పిహెచ్ఎస్ మొండ్రాయి పాఠశాల యందు సోమవారం రోజున రోటరీ క్లబ్ వరంగల్ వారు ఆల్ ఇన్ వన్ ఎస్ ఎస్ స్సి స్టడీ మెటీరియల్ 33 కాపీలను పాఠశాల ప్రధానో పాధ్యాయులు నామిరెడ్డి అశోక్ రెడ్డి జిహెచ్ఎమ్, ఏపిపిసి చైర్ పర్సన్ కృపారాణి, గ్రామ సెక్రెటరీ మధు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పంపిణీ చేసారు.ఈ కార్య క్రమానికి సహకరించిన కో కన్వీనర్ రోటరీ క్లబ్ వరంగల్ దీకొండ నరసింహారావుకి పాఠశాల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

పూర్వ విద్యార్థిని సన్మానించిన

బాలాజీ స్కూల్ యాజమాన్యం...

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 9(అక్షరంన్యూస్)

తూర్పు నౌక దళములో సబ్ లెఫ్టినెంట్ జనరల్ గా ఎంపికైన తమ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన పెద్దపోలు ఆకాష్ ను సోమవారం బాలాజీ హై స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా కరస్పాండెంట్ వలసాల బాలాజీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు, తమ విద్యా రంగంలో కష్టపడితే విజయం తప్పక వరిస్తుందని, దానికి నిదర్శనం ఆకాష్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆకాష్ ను ఆదర్శంగా తీసుకోనీ వారి యొక్క లక్ష్యాలు వైపు భవిష్యత్ వైపు అడుగులు వేసి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు, సన్మాన గ్రహీత ఆకాష్ మాట్లాడుతూ తన విజయానికి పునాది బాలాజీ స్కూల్ అని తనను అన్ని విషయాలలో స్కూలు ఉపాధ్యాయులు ప్రోత్సహించే వారని, తెలిపారు, ముఖ్యంగా విద్యార్థిని, విద్యార్థులు, సెల్ ఫోన్లకు దూరంగా ఉండి, మంచిగా చదువుకోవాలని, తరగతి గదులలో గురువులు నేర్పే ప్రతి విషయం మీద అవగాహన కలిగి ఉండాలని, గురు ముఖత జ్ఞానాన్ని పొంది, లక్ష్యసాధనం,సూచించారు, ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం దుశ్యాలువ మెమంటో, తో సన్మానించారు, ఈ కార్యక్రమంలో వలసాల బాలాజీ, హెచ్ఎం కే నరేంద్ర కుమార్, సిహెచ్ కిరణ్ కుమార్, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కారించాలి

.... అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 09 అక్షరం న్యూస్

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులకు తెలిపారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన బొంత పూజిత సింగరేణి ఓపెన్ క్యాస్ట్ మైనింగ్ క్రింద తమ గ్రామాన్ని తీసుకుందని, తాను తమ అమ్మమ్మ గారి ఊరు తుర్కల మద్దికుంట కు వచ్చి గత ఆరు సంవత్సరాలు గడిపామని, తన పై చదువుల కోసం తనకు ఆదాయ కుల ధ్రువీకరణ, నివాస ధ్రువీకరణ పత్రాలు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని అన్నారు. సుల్తానాబాద్ మండలం చిన్నబొంకూరు గ్రామానికి చెందిన బి.సతీష్ ఎంపీడీవో కార్యాలయం నందు గల దుకాణ సముదాయం నందు 1 రూమ్ జీవనోపాధి కోసం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సుల్తానాబాద్ ఎంపిడిఓ కు రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతర్గాం మండలం బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన పి. రాజేశం తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నరేందర్, కలెక్టరేట్ హెచ్ విభాగం సూపరింటెండెంట్ జగదీశ్వర్ రావు,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 9 అక్షరం న్యూస్:

ఏఐసీసీ అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 2009 సంవత్సరం డిసెంబర్ 9 తెలంగాణ ప్రక్రియ మొదలు పెట్టిన సోనియా గాంధీ ఆనాడు అనేక మంది విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేస్తున్న సందర్భంలో ఏ ఒక్క తెలంగాణ బిడ్డ చనిపోవద్దని ముఖ్య ఉద్దేశంతోనే ఆనాడు సెంట్రల్ గవర్నమెంట్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి సోనియా గాంధీ ఆనాడే తెలంగాణ ప్రక్రియను మొదలు పెట్టిన రోజులను తెలంగాణ యావత్ ప్రజలు ఎవరు కూడా మర్చిపోలేని రోజుగా ఈరోజును గుర్తుంచుకునే రోజు అలాగే గత సంవత్సరం 2023 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అనేక సంక్షేమ పథకాలు ఈరోజునే మొదలుపెట్టిన రోజు అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోనియా గాంధీ పిలుపుమేరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి మంత్రిమండలి మొత్తం కూడా ఉన్నది ముఖ్యంగా ఈ తెలంగాణ ప్రాంతంలో పెద్దపల్లి నియోజకవర్గంలో విజయ రమణారావు గెలుపు తర్వాత ఈ ప్రాంతం అభివృద్ధిలో రాష్ట్రంలోనే పెద్దపల్లి ముందంజలో దూసుకుపోతుందనడానికి ఎలాంటి సంయుక్తి లేకుండా వారు సారథంలో ఇంకా తెలంగాణ అభివృద్ధిలో ముందు ఉంటదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, యువజన సంఘం అధ్యక్షులు సోన్నాయిలెంకం శివరామకృష్ణ,మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి,వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు,మండల మార్కెట్ డైరెక్టర్లు ఎనగంటి రవి, ధ్యాగేటి రామచంద్రం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీస రాజు,మాజీ జడ్పిటిసి లంక సదయ్య,ముస్లిం మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి రహీం ఖాన్,మాజీ ఎంపీటీసీ పోట్టాల మొ%శీ%దయ్య, నాయకులు శ్రావణ్ కుమార్,కూస సతీష్, మోటం రాజశేఖర్, ఆశాడపు సురేష్, సోన్నాయిలెంకం ప్రేమ్ సాగర్,మెట్టు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ 6 అబద్ధాలు 66 మోసాలతో నేడు బీజేపీ బైక్ ర్యాలీ

పెద్దపల్లి నియోజకవర్గ యాత్రా ప్రముక్ వొల్లె తిరుపతి యాదవ్ సహా ప్రముక్ కందుల శ్రీనివాస్

పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 09 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ పెద్దపల్లి నియోజకవర్గ యాత్రా ప్రముక్ వొల్లె తిరుపతి యాదవ్ సహా ప్రముక్ కందుల శ్రీనివాస్ లు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ మేరకు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ గ్యారంటీల గారడి 6 అబద్దాలు 66 మోసాలు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 100 రోజుల్లో 6 గ్యారంటీలు ఏడాదిలో 66 వాగ్దానాలు 5 ఏళ్ల పదవీకాలంలో మ్యానిఫెస్టో హామీలను నెరవేరుస్తామని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాదిలో ఏ ఒక్క గ్యారంటీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయక ప్రజలను వంచించడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి బైక్ ర్యాలీ 10వ తేదీన మంగళవారం రోజున మధ్యాన్నం 2 గంటలకు సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రి నగర్ హనుమాన్ దేవాలయం నుండి పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు అనంతరం జెండా చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించబడును ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత పెద్దపల్లి బీజేపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు కావున పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని బీజేపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు తంగెడ రాజేశ్వర్ రావు పొల్సని సంపత్ రావు ఎర్రోళ్ల శ్రీకాంత్ వేల్పుల రమేష్ ముంజ రాజేంద్ర ప్రసాద్ మామిడి ఉమేష్ రేండ్ల వేణు తదితరులు పాల్గొన్నారు

పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జాతీయ రహదారుల ఆర్బిట్రేషన్ చెల్లింపులు వేగవంతంగా పూర్తి చేయాలి

ధరణి పెండింగ్ దరఖాస్తులు, జాతీయ రహదారుల భూ సేకరణ చెల్లింపులు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్-09 అక్షరం న్యూస్

RISING
SRI KOYA SREE HARSHA
COLLECTOR & DISTRICT MAGISTRATE, PE

జిల్లాలో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధరణి పెండింగ్ దరఖాస్తులు, జాతీయ రహదారుల భూ సేకరణ చెల్లింపుల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి డివిజన్ వారిగా పెండింగ్ ధరణి దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ధరణి వెబ్ సైట్ లో నూతనంగా పెండింగ్ మ్యూటేషన్, పెండింగ్ సక్సెషన్ మొదలగు మాడ్యుల్స్ ను ప్రభుత్వం జిల్లా కలెక్టర్ నుంచి అదనపు కలెక్టర్ , రెవెన్యూ డివిజన్ అధికారులకు బదలాయించడం జరిగిందని, వీటిని వేగవంతంగా క్లియర్ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మంచిర్యాల వరంగల్ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ ఆర్బిట్రేషన్ సంబంధిత రైతులకు వేగవంతంగా చెల్లింపులు చేయాలని, జాతీయ రహదారి నిర్మాణ పనులు త్వరగా గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు నేషనల్ హైవే అథారిటీకి పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , గోదావరిఖని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు , అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డు అందుకున్న ప్రమీల

నిస్వార్థ సేవలకు, విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే అవార్డు -భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు ఎస్.పి సుమనాక్సర్

జ్యోతి నగర్ ఎన్టీపిసి, డిసెంబర్ 9: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీకి చెందిన సమత ఫౌండేషన్ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల సావిత్రిబాయి పూలే జాతీయ అవార్డు - 2024 ను అందుకున్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని పంచశీల ఆశ్రమంలో సోమవారం జరిగిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ 40 వ రాష్ట్రీయ రైటర్స్ కాన్ఫరెన్స్ లో జాతీయ అధ్యక్షుడు ఎస్. పి సుమనాక్షర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ ల చేతుల మీదుగా ప్రమీల ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు సుమనాక్షర్ మాట్లాడుతూ దుర్గం ప్రమీల - నగేష్ గత 20 సంవత్సరాలుగా ఎందరో నిరుపేద లకు సహాయ సహకారాలు అందిస్తూ, విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని, ఉన్నత విద్య చదివే విద్యార్థులకు అండగా నిలిచి పలు సూచనలు చేయడంతో పాటు తమ వంతు ఆర్థిక సహాయం కూడా అందిస్తున్నారని అన్నారు. సామాజిక సేవకురాలుగా, ఒక ఉపాధ్యాయురాలుగా ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ ల విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దుర్గం ప్రమీల మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి ఈ అవార్డుకి ప్రమోట్ చేసిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మను కు , అవార్డు అందించిన జాతీయ అధ్యక్షులు ఎస్పీ సుమనాక్షర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు ప్రదానంతో మరింత బాధ్యత పెరిగిందని తన శక్తి వంచన మేరకు పేదలకు సేవ చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రమీలకు మండల పరిధిలోని పలువురు ఉపాధ్యాయ, ఉపాధ్యాయునిలు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

ఆరు గ్యారెంటీ అబద్ధాలు 66 మోసాలతో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన..!!

బిజేపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి.

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పేర్కొన్న ఆరు గ్యారెంటీలు అబద్ధాలు అని, 66 మొసాలతో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన పూర్తి చేసుకుందని గోదావరిఖని,మార్కండేయ కాలనీలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.సమావేశంలో సునీల్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తోంది అన్నారు. ఇది వారి అసమర్థతను కప్పిపుచ్చుకునే పథకమే తప్ప, ప్రజల సంక్షేమానికి సహాయకరంగా ఉండదు అన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో చోటుచేసుకున్న అవినీతి, వృథా ఖర్చులు, మరియు ప్రజా సమస్యల పట్ల వారి నిర్లక్ష్యం అందరికీ తెలిసిందేన్నారు.సమావేశంలో పలువురు బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను, వాటి అమలు సంబంధిత అంశాలను ఒకటొక్కటిగా విశ్లేషించారు. కాంగ్రెస్ హామీలు ఖాళీ మాటలు మాత్రమేనని, వాటిని ప్రజల ముందు బహిర్గతం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని పేర్కొన్నారు.సమావేశంలో సీనియర్ నాయకులు మేర్గు హన్మంతు గౌడ్,ఆరుముల్ల పోచం,క్యాతం వెంకట రమణ మరియు మండల అధ్యక్షులు కోడూరి రమేష్,మిట్టపల్లి సతీష్,గుండబోయిన భూమన్న,గోపగాని నవీన్ గౌడ్,బానాల స్వామి,కొమ్ము గట్టన్న,సోమారపు లావణ్య,మహవాది రామన్న,దాసరి శ్రీనివాస్,కాసిపెట శివాజీ,పెద్దపల్లి రవిందర్,ఈదునూరి చిరంజీవి,నర్సింగ్,రాజెందర్,కుమార్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల బంద్ ప్రశాంతం

స్వచ్ఛందంగా మూతపడిన దుకాణాలు.

ములుగు/నూగూరు వెంకటాపురం/డిసెంబర్ 9/ అక్షరం న్యూస్:-

ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టుల బంద్ ప్రశాంతంగా ముగిసింది. వారోత్సవాల ప్రారంభంలోనే ఏటూర్ నాగారం మండలం చల్పాక అటవీ సమీపంలో డిసెంబరు ఒకటవ తేదీ ఆదివారం పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో అగ్ర నేతలు మృతి చెందడంతో మావోయిస్టులు తెలంగాణ రాష్ట్ర బంద్ నకు పిలుపునిచ్చారు.చల్పాక అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ బూటకమని పేర్కొంటూ లేఖను విడుదల చేశారు.ఎన్ కౌంటర్ నిరసిస్తూ డిసెంబర్ 9 సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బందుకు పిలుపునిస్తున్నట్లు మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ ప్రకటించారు.దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బంద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రత చర్యలను కట్టు దిట్టం చేశారు.మండల కేంద్రంతో పాటు పల్లెల్లో వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసి వేశారు.పెట్రోల్ బంకులు,సినిమా హాలు మూసివే శారు.ప్రభుత్వ,ప్రైవేటు,విద్యాలయాలు,కార్యా లయాలు పనిచేశాయి.మీసేవ కేంద్రాలు మూత పడ్డాయి.రవాణా సౌకర్యం యధావిధంగా కొన సాగింది.భద్రాచలం-వెంకటా పురం,ఏటూరు నాగారం వరకు ఆర్టీసీ బస్సులు తిరిగాయి. ఆటోలు,టాటా మ్యాజిక్కులు, యధావిధిగా తిరిగాయి.పోలీసుల అప్రమత్తమై మావోయిస్టు ప్రభావిత సరిహద్దు ప్రాంతాల్లో రహదారులపై పోలీస్ బలగాలను మోహరించారు.వెంకటా పురం గ్రామ శివారులోని శాంతి నగర్ సమీ పంలో ఎస్ఐ కొప్పుల తిరుపతి ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ చేశారు.భద్రాచలం,చర్ల,వాజేడు,చత్తీస్ ఘడ్ నుండి వచ్చి,వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి సోదాలు చేశారు.అనుమానితు లనుండి వివరాలను సేకరించారు.మావోయి స్టులు అలజడిని సృష్టించే ఆస్కారం ఉన్నందున టార్గెట్ ఉన్న నేతలను పోలీసులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించినట్లు తెలుస్తోంది.పోలీసుల కట్టుదిట్టమైన చర్యలతో బంధు ప్రశాంతంగా ముగియడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

సోనియా గాంధీ వల్లనే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైంది

- మందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ట తిరుపతి యాదవ్

-ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కాంగ్రెస్
Shot on OnePlus

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 09 అక్షరం న్యూస్:

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ వల్లనే సాధ్యమైందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. సోమవారం సోనియా గాంధీ 78వ జన్మదిన సందర్భంగా రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని స్థానిక శ్రీపాద భవన్ (ఐ ఎన్ టి యు సి) కార్యాలయం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొద్ద బాపన్న, సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి ఆత్మ బలిదానాలను ఆపేందుకు ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగుతుందని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత,తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని ప్రధానమంత్రి పదవి చేపట్టేందుకు అవకాశం వచ్చిన కూడా అవకాశాన్ని తృణప్రాయంగా వదిలిపెట్టిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని కొనియాడారు. త్యాగశీలి సోనియా గాంధీ సుఖ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన రామగుండం రైల్వే కార్మికుని కుటుంబానికి 7 రూపాయలు నష్టపరిహారం అందజేత.

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం రైల్వే వర్క్ షాప్ లో విధినిర్వహ ణంలో 1/7/24 న మృతిచెందిన బంపట్ల ప్రసాద్ కుటుంబానికి 7 లక్షల రూపాయలు అష్టపరిహారం ఇవ్వడానికి ధనలక్ష్మి ఇంజనీరింగ్ ఎంటర్ప్రైజెస్ కాంట్రాక్టర్ ఒప్పుకోవడం జరిగింది. ఒప్పందం చేసుకున్న ప్రకారంగా ఈరోజు రైల్వే డిపో వద్ద మృతుని తల్లి గారైన బంపట్ల పార్వతి కుటుంబ సభ్యులు తోటి కార్మికులు సిఐటియు నాయకుల మరియు రైల్వే అధికారుల సమక్షంలో ఇవ్వడం జరిగింది. అందులో 2 లక్షల రూపాయలు నగదు రూపేనా. మిగతా 5 లక్షల రూపాయలు బంపట్ల పార్వతి బ్యాంక్ అకౌంట్లో జమ చేయడం జరిగింది. నష్టపరిహారం రావడానికి సహకరించిన రైల్వే కాంట్రాక్టు కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు, అధికారులు సిఐటియు మరియు కాంగ్రెస్ నాయకులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారి రామకృష్ణ మరియు సిఐటియు అనుబంధ రైల్వే రైల్వే కాంటాక్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం రామాచారి అడ్వైజర్ ఎన్. బిక్షపతి, ప్రధాన కార్యదర్శి బొంకూరి మహేష్ ఉపాధ్యక్షులు ఎండి యాసిన్ కోశాధికారి ఎం తిరుపతి మృతుని కుటుంబ సభ్యులు బంపట్ల పార్వతి ,రాజు , కాంట్రాక్టర్ ప్రతినిధి నర్సింగారావు పాల్గొన్నారు

ఉద్యమకారులకు న్యాయం జరగాలి

పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 9 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరాడిన ఉద్యమకారులకు న్యాయం జరగాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆకాంక్షించారు. పెద్దపల్లి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సోమవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఉద్యమ కళాకారులకు, ఇంటి స్థలాలు, రూ. 25 వేల పెన్షన్, బస్సు పాస్, హెల్త్ కార్డ్ తోపాటు జార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న విధంగా అన్ని సంక్షేమ పథకాలలో 20 శాతం వాటా ఇస్తామని చెప్పినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు డబ్బేట చంద్రకళ, తాడూరి శ్రీమాన్, రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, రాష్ట్ర సెక్రటరీ బింగి రాజు, పెద్దపల్లి ఉపాధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్, మూల మల్లేశం, చింతకుంట వెంకటరెడ్డి, చర్లపల్లి సురేష్, గోష్కల రమేష్, కళా విభాగం జిల్లా అధ్యక్షులు తూండ్ల రాజయ్య, దుబాసి శ్రీనివాస్, బందరు సంపత్, తూముల నంబారావు, శ్రీనివాస్, బూర్ల ధనంజయ్, కల్వల తిరుపతి, దామ సదయ్య, తిరుపతి, సదానందం, తిరుపతి, చంటి నర్సక్క, కర్నాటి సీతక్క, లలితా ఠాగూర్, జ్యోతి ఠాగూర్, బొరగాని విద్యాసాగర్, రూప ఠాగూర్, గుజ్జుల పద్మ, రౌతు సందీప్, సంజయ్, అజయ్ కుమార్, మల్లేశం, కల్వల రవీందర్, అడ్లూరి హరిత, కలవల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో నృత్యాలతో అలరించిన చిన్నారులు

అభినందించి ఆశీర్వదించిన శివాలయం ప్రధాన అర్చకులు రాంపల్లి వామన శర్మ

జ్యోతినగర్, డిసెంబర్9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: సమాజంలో ప్రస్తుతం అంతరించిపోతున్న సాంప్రదాయ నృత్యాలను మళ్ళీ నేటి నవతరానికి అందించాలనే ఉద్దేశంతో ఈచిన్నారులు ముందుకు వచ్చారు అని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ సభ్యుడు జనగామ తిరుపతి అన్నారు. ఆదివారం సాయంత్రం ఎన్ టి పి సి, పి టి ఎస్, వైకుంఠ పురం లోని శివాలయంలో శ్రీ శ్రీ బ్రహ్మశ్రీ రాంపల్లి వామనశర్మ గజ్జలపూజ లు నిర్వహించారు. నృత్య విద్యార్థుల మాస్టర్ నాగరాజు , తల్లి తండ్రుల ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ శాస్త్రోక్తంగా విద్యార్థులతో విగ్నేశ్వరుడు, శివయ్య, నటరాజాస్వామి, అమ్మ వారి వద్ద గజ్జలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నృత్యాన్ని అభ్యసించిన చిన్నారుల కాళ్లకు గజ్జలు కట్టి శివాలయంలో స్వామి వారి ముందు నృత్యాలు చేపించారు. ఈసందర్భంగా శివాలయం ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ఈరోజు 5 మంది విద్యార్థినులకు కుమారి మహతి, హారిని, సహస్ర, ఆధ్య, అనణ్య లకు గజ్జల పూజ చెయ్యడం జరిగిందన్నారు. వీరందరు ఉన్నత విద్యలు అభ్యశించాలి అని అలాగే దేశ విదేశాలలో నృత్య ప్రదర్శనలు చేసి తల్లి తండ్రులకు, గురువులకు, దేశానికి మంచిపేరు తేవాలి అని అన్నారు. ప్రతి ఒక్కరు భారతదేశ సంప్రదాయాలను కాపాడుతు సంప్రదాయ నృత్యాలు నేర్చుకోవాలని, మన కళలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ సభ్యుడు జనగామ తిరుపతి, అయ్యప్ప స్వాములు, చందర్, వేణు గోపాల్, భరత్ స్వామి, రజనికాంత్ విద్యార్థుల తల్లిదండ్రులు, భక్తులు అయ్యప్ప స్వాములు పాల్గొని చిన్నారులను అభినందించారు .

కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

జ్యోతి నగర్ ఎన్ టి పి సి డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని కోర్టు ఆవరణంలో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ లీగల్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో మున్సిప్ కోర్టు ముందు కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. లీగల్ అధ్యక్షులు కొప్పుల శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, రాష్ట్ర లీగల్ సెల్కన్వీనర్ గడమల్ల వరలక్ష్మి చేతుల మీదుగా కేక్ కట్ చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను తీర్చిన గొప్ప నాయకురాలు రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరగవుతుందని తెలిసి కూడా తెలంగాణకు ఇచ్చిన ఆమె గొప్పతనాన్ని చాటుకున్న గొప్ప నాయకురాలు అని ఆమె ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం కరీంనగర్ వరంగల్ లాగా సిటీల అభివృద్ధి ఇస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జవ్వడి శ్రీనివాస్, లీగల్ సెల్ కన్వీనర్ ముష్క రవికుమార్, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు మాదాసి శ్రీనివాస్, పాత అశోక్, దేశెట్టి అంజయ్య, గౌటో నరేష్ ,అరుణ్, జగిరి రాజయ్య, నూనె సత్యనారాయణ, ప్రకాష్, 50 మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

ఐసిఐ గోదావరిఖని (శిల్పులు) ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస నైపుణ్య శిక్షణ

జ్యోతి నగర్ ఎన్ టి పి సి డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఐ సి ఐ గోదావరిఖని శిల్పుల అధ్యక్షులు రమేష్ అబ్బా నాయకత్వం లో సోమవారం సభ్యుల శిక్షణ కార్యక్రమాల సమావేశం జరిగినది. ఐ సి ఐ 2025 భవిష్యత్తులో జరిగే వ్యాపార, నాయకత్వ, సామాజిక సేవ, శిక్షణ.. యువ నాయకత్వం.. మహిళా నాయకత్వం.. విద్యార్థి నాయకత్వం.. అనే అంశాలపై చర్చ జరిగింది... ఎలా ముందుకెళదాం అలాగే మంచి స్పీకర్ అయ్యే అవకాశం ట్రైనర్ అయ్యే అవకాశంలో మనలో ఎంతమంది రెయిన్ ద ట్రాన్స్ఫర్మ్ ట్రైనర్స్ వర్క్ షాప్ వెళ్లాలనుకునేవారు 25 రోజుల ఆన్లైన్ వర్క్ షాప్ మరియు రెండు రోజుల ఆఫ్ లైన్... రెండు రోజులకు కరీంనగర్లో 4వేల రూపాయలు... హైదరాబాదులో 5500 ఉంటుందని తెలిపారు... ఇక ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య.. కోశాధికారి మేజిక్ రాజా... ఐ సి ఐ ముఖ్య సలహాదారులు వేరుకొండ కోటేష్ గౌడ్.. విజయ శంకర్.. డాక్టర్ శ్రీహరి.. తదితరులు పాల్గొని కూలంకషంగా చర్చించడం జరిగింది.,

రాయల్ హోల్ సెల్ చికెన్ సెంటర్ ను సందర్శించిన కేకే

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -09(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలకేంద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు . దుద్దెడా బానుప్రకాష్ ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ రాయల్ చికెన్ సెంటర్ ను రాజన్న సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకుల తో కలిసి సందర్శించారు భాను ను కేకే మహేందర్ రెడ్డి అభినందనలు తెలిపారు వినియోగదారుల మన్నలను పొందాలని సూచించారు .. ఈ సందర్బంగా షాప్ యజమాని భాను కేకే ను శాలువా తో సత్కరించారు.రాయల్ చికెన్ ప్రొప్రైటర్ భాను మాట్లాడుతూ సరసమైన ధరలకు ,వివాహాది శుభకార్యములకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు, సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వీరి వెంట ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు,ఉచిడి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

కొత్తగూడ మండలం లో తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ డిసెంబర్ 9(అక్షరం న్యూస్) కొత్త గూడ మండలం లోని తెలంగాణ స్వరాష్ట్రం ఇచ్చిన తెలంగాణ తల్లి అమ్మ సోనియా గాంధీ జన్మదిన వేడుకలను తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ వారి సూచనల మేరకు కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య వారి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భారీ కేక్ కట్ చేసి తల్లి సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి లావణ్య వెంకన్న జిల్లా నాయకులు బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసిలు కందిమల్ల మధుసూదన్ రెడ్డి, కారోజు రమేష్ పులుసం పుష్పలత శ్రీనివాస్ రాజ%శీ% సారంగం సీనియర్ నాయకులుబోయినేని ప్రశాంత్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య ఆదర్శ రైతు మండల అధ్యక్షులుబొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్,నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ కార్యదర్శి, వల్లపు రంజిత్ ఓబీసీ జిల్లా కార్యదర్శి మాజీ సర్పంచ్ లు ఇర్ప రాజేశ్వరరావు ఈసం స్వామి సూర పాపయ్య వజ్జ పుల్లయ్య వెలుదండి వేణు టౌన్ ఉపాధ్యక్షులు బోడ ఈరియా నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బీరెల్లి సతీష్ దేస్య భానోత్ దేవేందర్ సిరిగిరి సురేష్ తోల%శీ% అనంతరావు ఈక నరేష్ కందుల సందీప్ కత్తుల వెంకన్న కళ్యాణ్ దారం భూపాల్ కాట్రోజు బిక్షపతి చొప్పరీ కుమార్ ఈరియా టెంటు వెంకన్న ఆలూరి రాజు గుండుక శ్రీను, భైరబోయిన రాజయ్య మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్వో ఎం. రాజేశ్వరి తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.

గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులు చింతల చెర్వు కోటేశ్వరరావు గత ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకం కోసం చెల్లించిన వాటా ధనం మాత్రమే తిరిగి అందించారనీ, ప్రభుత్వ హామీ ప్రకారం పథకాన్ని వంద రోజుల్లో నగదు బదిలీ రూపంలో అమలు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు దరఖాస్తు చేసుకోగా, సంబంధిత శాఖ ఓ.ఎస్.డి. కి ఉన్నతాధికారులకు దరఖాస్తు పంపాల్సిందిగా అదనపు కలెక్టర్ సూచించారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన తోటకూరి భద్రమ్మ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 56/1లో 9 ఎకరాల 36 గుంటల భూమి తన భర్త పేరు మీద ఉందని, తన భర్త మరణించినందున సదరు భూమిని తన పేరున బదలాయించా లని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీవోకు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.

ఏన్కూరు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన వై. లక్ష్మీ తనకు ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్డు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం పుట్టకోట ప్రాంతానికి చెందిన ఎస్.కే. సైదా తనకు ప్రమాదంలో ఎడమ కాలు విరిగిందని, తనకు ట్రై సైకిల్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం ప్రకాశ్ నగర్ ప్రాంతానికి చెందిన షేక్ సైదాబీ తాను దివ్యాంగురాలని, తన భర్త చనిపోయారని, తనకు డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి మండల కేంద్రం లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)డిసెంబరు 09: ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్ స్టేషన్ ఆవరణలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కడారి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డిలు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల కోరిక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ ప్రదాత తెలంగాణ తల్లి సోనియాగాంధీని వారు అన్నారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, ఎం డి. బాషుమియా, లోనే శ్రావణ్ కుమార్, గాదె మహేందర్ రెడ్డి, నీలం యువరాజ్, వెంకట రెడ్డి, కావటి బాస్కర్. ఇబ్రహీం పాష, రంగు రాజు, బిర్రు మధు. వెంకటేష్ యాదవ్, రామకృష్ణ, హరీష్, శివప్రసాద్, కిరణ్. భరత్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీహర్ష రాగ సృజన రిసెప్షన్ వేడుకలు...

- ఆటపాటలతో డ్యాన్సులు..
- నవ దంపతులను ఆశీర్వదించిన అతిథులు..

ఖమ్మం/ వైరా డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

నంబూరి రామారావు శ్రీదేవి దంపతుల కూతురు రాగ సృజన వివాహం మట్టా నాగ రాజేంద్ర బాబు అన్నపూర్ణ దంపతుల కుమారుడు శ్రీ హర్షతో శుక్రవారం వైరాలో ఘనంగా వివాహం జరిగింది అనంతరం ఆదివారం ఒంగోలు ఏవన్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో రిసెప్షన్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. నవ దంపతులను అతిథులంతా రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇరువురి కుటుంబాల కు చెందిన మట్టా వారు నంబూరి వారు కుటుంబాలకు చెందిన కుటుంబ సభ్యులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆనందోత్సవాల మధ్య కేక్ కటింగ్ చేసి ఆటపాటలతో సంగీతాలతో నృత్యాలతో మ్యూజికల్ నైట్ నిర్వహించారు.

సినీ యాంకర్ లు పాటలతో అలరించారు కుటుంబ సభ్యులతో అతిధులతో చేయించిన డ్యాన్సులు అందర్నీ ఆకట్టుకున్నాయి.. ఈ రిసెప్షన్ వేడుకల్లో 12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత రంగా వాసవి రాయపూడి రజిని నంబూరి సత్యనారాయణ లక్ష్మి నంబూరు శ్రీనివాసరావు కస్తూరి నంబూరు నరసింహారావు విజయలక్ష్మి దంపతులు నంబూరి విజయ రాణి నంబూరు లక్ష్మి కెసానాగేశ్వరి దేవి శెట్టి రాంబాబు రాణి నంబూరు భరత్ సాయి భవ్య కొడుకులు కూతుళ్లు అల్లుళ్లు మనవాళ్లు మనవరాళ్లు మేనల్లుళ్లు మేనకోడళ్ళు రంగా సత్యనారాయణ మాదినేని దుర్గా ప్రసాద్ రాయపూడి వెంకటేష్ నూకల ప్రసాద్ రావు నూకల శ్రీనివాసరావు కొల్లా రాంబాబు రాయపూడి నారాయణరావు వజినేపల్లి చక్రవర్తి గ్రంధి ప్రవీణ్ కుమార్ తదితరులు రిసిప్షన్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

రాష్ట్రస్థాయి బాల వై జ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక పై హర్షం

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -09(అక్షరం న్యూస్)

జిల్లా స్థాయిలో జరిగిన బాల వైజ్ఞానిక ప్రదర్శనలో ముస్తాబాద్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థిని గంప మైతిలి తయారుచేసిన “వాతావరణ కాలుష్యంతో సహజవాయు తయారీ”అనే ప్రదర్శన ప్రధమ బహుమతి అందుకోవడంతోపాటు రాష్ట్రస్థాయిలో జరిగే వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కోవడం అభినందనీయం అని ప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్ అన్నారు. ఈ సందర్బంగా విద్యార్థిని, గైడ్ ఉపాధ్యాయుడి ని సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పర్యావరణహితమైన సహజవాయువు తయారీ వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడం ప్రధాన ఉద్దేశంతో తయారు చేయబడినది దీనికి గైడ్ టీచరు రాజ్ మహమ్మద్ ఉపాధ్యాయుల కృషినీ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీమతి ,వీరస్వామి రాజేంద్రప్రసాద్ జోత్స్న ఎల్లారెడ్డి జ్యోతి రాణి శంకరయ్య గోవర్ధన్ లక్ష్మణ్ దామెర శ్రీనివాస్ వ్యాయామ ఉపాధ్యాయులు అంకం రాజశేఖర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

1989 బ్యాచ్ హెడ్ కానిస్టేబుల్స్ ఆత్మీయ సమ్మేళనం..

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

ఖమ్మం: వైరా రోడ్డు లోని కావేరి హొటల్ లో సోమవారం 1989 బ్యాచ్ హెడ్ కానిస్టేబుల్స్ ఆత్మీయ సమ్మేళనం సందడిగా జరిగినది. ఇటీవల మరణించిన తమ సహచరులకు రెండు నిమిషములు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాలను ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. తమ బ్యాచ్ హెడ్ కానిస్టేబుల్స్ అందరూ ఎస్సైలుగా సిఐలుగా పదోన్నతి పొంది కొంతమంది పదవీ విరమణ చేయగా ఇంకా కొంతమంది సర్వీసులో ఉండడం ఒకరికొకరు పరస్పరం అభినందించుకొన్నారు. శిక్షణలో మరియు విధులలో వారు ఒకరికొకరు సహకరించుకున్న విషయాలను గుర్తు చేసుకొని ఆనందం పంచుకున్నారు. సమాజానికి ఏదైనా ప్రయోజనం చేకూర్చే ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయం తీసుకున్నారు. చివరగా బరువెత్తిన హృదయాలతో ఒకరికి ఒకరు వీడ్కోలు చెప్పుకుని సమావేశము ముగించినారు. ఈ కార్యక్రమంలో సిఐలు వెంకటేశ్వర్లు, నరేష్బాబు రిటైర్డ్ సిఐ వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఎస్ఐలు రాధాకృష్ణమూర్తి లక్ష్మీనారాయణ, శంతన్, హకీమ్, కృష్ణమూర్తి , పూర్ణచందర్ రావు, వెంకటరెడ్డి, నక్క వెంకటేశ్వర్లు, బుర్లే రామారావు, ప్రసాద్, ఆనందరావు, వేణుగోపాలచారీ, సాల్మన్ రాజు, సత్యనారాయణ, చంద్రశేఖర్, రాజమౌళి,రంగారావు లు పాల్గొన్నారు.

ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో.. ఘనంగా సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలు..

కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేసిన తల్లి అంటూ.. నేతల శుభాకాంక్షలు

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

ఖమ్మం: కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 78వ జన్మదినోత్సవాన్ని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును.. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ కట్ చేశారు. అనంతరం పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ..60 ఏళ్ల పోరాటాన్ని గౌరవించి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మ ఏర్పాటు చేశారని తెలిపారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా తల్లి పాత్ర పోషించారని గుర్తు చేశారు. అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడూ సోనియమ్మకు తెలంగాణ అంటే ప్రత్యేక అభిమానమని, అంతకుమించిన అనుబంధమని అన్నారు. ఆవిడ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ పార్టీ నాయకులు, శ్రేణులంతా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు మిక్కిలినేని నరేందర్, మందడపు మనోహర్, తాళ్లూరి రాము, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఉమ్మినేని కృష్ణ, లింగాల రవికుమార్, ఎయిర్టెల్ నరసింహారావు, మక్కా శేఖర్ గౌడ్, బోడ శ్రావణ్, భానోత్ ఉత్తేజ్ నాయక్, సురేష్ నాయక్, సైదులు, గురుమూర్తి, మాజీద్, అంజనీ కుమార్, బచ్చలకూరి నాగరాజు, పార్వతి రెడ్డి, శ్రీకళా రెడ్డి, హారిక నాయుడు, జిల్లా సాంస్కృతిక విభాగ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేత

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -09(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం సాయంత్రం స్టడీ అవర్లో ఆకలితో అలమటించకుండా ఉండడానికి మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు సౌజన్యంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులకు స్నాక్స్ వితరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తు శరత్ రావు గతంలో కూడా చాలాసార్లు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పదో తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం స్నాక్స్ వితరణ చేయడం జరిగింది.అని తెలిపారు.ఈ సంవత్సరం కూడా తనకు తానుగా విద్యార్థుల ఆకలిని గుర్తించి మండలంలోని అన్ని పాఠశాలల పదవ తరగతి విద్యార్థుల కోసం స్నాక్స్ వితరణ చేయడం జరిగింది,అని తెలిపారు .ఈ సందర్భంగాప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం ఇచ్చేందుకు ముందుకు రావటం తో పాఠశాలప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్ , పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది , విద్యార్థులుశరత్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు ..ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు

- **2026 డిసెంబర్ 31 వరకు టాక్స్ లేకుండానే..**
- **కాలుష్య నివారణకు ప్రభుత్వ చర్యలు**
- **జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు**
- **ఓవర్ లోడ్ తో వాహనాలను నడుపితే కఠిన చర్యలు**

పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 9 అక్షరం న్యూస్‌బీ

రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్య నివారణ కోసం ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రోత్సాహకాలు అందిస్తుందని దీనిని వాహనదారులు వినియోగించుకోవాలని జిల్లా రవాణాశాఖ అధికారి రంగారావు సూచించారు. ఎలక్ట్రిక్ తో తయారుచేసిన ఎలాంటి వాహనాల కైనా 2026 డిసెంబర్ 31వ తేదీ వరకు టాక్సీ వర్తించకుండా ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఆయన తెలిపారు.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో డి టి ఓ రంగారావు అక్షరం ప్రతినిధితో సోమవారం ప్రత్యేకంగా మాట్లాడారు.

పెట్రోల్ డీజిల్ తో నడిచే వాహనాల వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడి జీవన ప్రమాణ స్థాయి తగ్గిపోతుందని అందుకే ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. దీనివల్ల ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నా పెట్రోల్, డీజిల్ అవసరం లేకుండా పోతుందని విదేశీ మార్గ ద్రవ్యం మిగిలిపోతుందని ఆయన తెలిపారు.

సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రభుత్వం ప్రోత్సాహం

అలాగే ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ తగ్గించడం కోసం విద్యుత్ ఉత్పత్తిని పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా సోలార్ తో విద్యుత్ ఉత్పత్తి చేసుకునేందుకు సబ్సిడీ ద్వారా అవసరమైన పరికరాలను లబ్ధిదారులకు అందజేస్తుందని ఈ అవకాశాన్ని కూడా వినియోగదారులు వినియోగించుకోవాలని సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించుకునేవారు సోలార్ విద్యుత్ ద్వారా తమ వాహనాలకు చార్జింగ్ పెట్టుకోవడం ద్వారా ఎలాంటి ఖర్చు లేకుండా ఉంటుందని దీని వల్ల వినియోగదారులకు ఆర్థిక భారం లేకుండా పోతుందని ఆయన పేర్కొన్నారు. ఇంటి పైన సోలార్ ప్లేట్స్ ఏర్పాటు చేసుకొని కరెంటు గ్రిడ్ కనెక్షన్ తీసుకోవడం ద్వారా ఎక్కువ ఉత్పత్తి అయిన విద్యుత్ను అవసరాన్ని బట్టి వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు.

ఓవర్ లోడ్ వాహనాలు నడిపితే కఠిన చర్యలు

రోడ్లపై ఓట్లు వాహనాలు నడిపే శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డిటిఓ రంగారావు హెచ్చరించారు. రోడ్లపై తమ శాఖ ఆధ్వర్యంలో నిత్యం తనిఖీలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. టాక్సీ పెండింగ్ ఉన్నవారు సకాలంలో చెల్లింపులు చేసుకొని అపరాధ రుసుము భారం నుండి బయటపడాలని సూచించారు. ముఖ్యంగా స్కూల్ బస్సులను ఎప్పటికప్పుడు ఫిట్నెస్ చేసుకోవాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

సోనియాగాంధీ త్యాగం హర్షణయం..

మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 9.

కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యురాలు, ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ త్యాగం హర్షనీయమని అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య కొనియాడారు. సోనియాగాంధీ 79వ జన్మదిన పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనముగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర కళను సహకారం చేసి తెలంగాణ ప్రజల నుండి ఇచ్చిన తల్లి గా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన సోనియాగాంధీ జన్మదినాన్ని జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక బిజెపి,భారాస నాయకులు విమర్శలు చేస్తున్నారు ఒకసారి వారు ఆత్మ విమర్శన చేసుకోవాలి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకుని రెండో సంవత్సరంఈ అడుగుపెడుతూ గత పాలకులు ఈ రాష్ట్రాన్ని విస్మరిస్తే సంవత్సరం కాలం వ్యవధిలోనే అనేకమైన సంక్షేమ పథకాలు చేపట్టారని తెలిపారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి అనేకమైన ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి ఎంతోమంది నిరుద్యోగుల నుంచి మేధావుల నుంచి ఉద్యమకారుల నుంచి మన్న నలు పొందుతుంది తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంతెలంగాణ రాష్ట్రంలో మలదశ ఉద్యమంలో మానుకోట ఉద్యమ నాయకులు క్రియాశీలక పాత్ర పోషించారని, వారందరు కూడా రాబోయే రోజుల్లో ఇక్కడున్నటువంటి ప్రజాప్రతినిధులతోని చర్చించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వారందరికీ సముచిత స్థానం కల్పించే విధంగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో డిసిసి అధికార ప్రతినిధి ఆరెంద్ర వెంకటేశ్వర్లు, టిపిసిసి ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అజ్మీరా సురేష్,మహిళ మండల ప్రెసిడెంట్ స్వర్ణలతటౌన్ ప్రధాన కార్యదర్శులు బందారు చిరంజీవి, బొల్లు రాజు, ఐ ఎన్ టి యు సి టౌన్ అధ్యక్షులు మందాటి శ్రీనివాస్, టౌన్ ఉపాధ్యక్షులు బట్టు దేవ సింగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిధర్ గుప్తా, శాంతన్ రామరాజ్ సిరిపురం వీరన్న, ఆవుల సతీష్, నాసర్,ప్రభాకర్, బండి వెంకన్న, వీరన్న, నాలమస రవీందర్, హాలిమ్, దండెం వెంకన్న,మహిళ నాయకులు, సత్య మనోరమ్మ,%ూ% బ్లాక్ అధ్యక్షురాలు భూక్యా విజయలక్ష్మి, లక్ష్మి, దేవి, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జి మనుగడకు శాశ్వత పరిష్కారం చూపించాలి ..

సిపిఎం నాయకులు యర్రా శ్రీకాంత్, వై విక్రమ్

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

ఖమ్మం: సారధి నగర్ – మామిళ్ళగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి సేవలను ప్రజలకు అందుబాటులో తేవడాన్ని ఆహ్వానిస్తున్నామని, ఈ బ్రిడ్జి మనుగడకు శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ కోరారు సోమవారం పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సారధి నగర్ – మామిళ్ళ గూడెం రైల్వే అండర్ బ్రిడ్జిని నాయకులు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణానికి సిపిఎం పార్టీ శ్రీకారం చుట్టిందని, నాడు మున్సిపల్ చైర్మన్ సమీనా ఆఫ్రోజ్ పాలకవర్గంలోనే 52 లక్షలు కేటాయింపు చేసినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వాలు ఎలాంటి ముందు చూపు లేకుండా గతంలో అస్తవ్యస్తంగా బ్రిడ్జి నిర్మాణం చేశారు పేర్కొన్నారు. దానితో ప్రతి వర్షాకాలంలో బ్రిడ్జిని మూత వేయడం పరిపాటిగా మారిందన్నారు. రైల్వే అండర్ బ్రిడ్జి పూర్తి శాస్త్రీయ పద్ధతిలో పూర్తి చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో గతంలో అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పు కాంగ్రెస్ ప్రభుత్వం చేయొద్దని హితవు పలికారు. వర్షాలు వచ్చినప్పుడు ప్రజలు ఇబ్బంది పడకుండా వరద నీళ్ళ పోవడానికి శాస్త్రీయ పద్ధతిలో కాల్వలు నిర్మించాలని డిమాండ్ చేశారు. సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలని కోరారు మామిళ్లగూడెం, సారధి నగర్ ప్రజల సౌకర్యార్థం సిపిఎం పార్టీ చేసిన ఆందోళనల ఫలితంగానే నేడు ఈ బ్రిడ్జి ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, ఎం ఏ జబ్బర్, ఎస్.నవీన్ రెడ్డి, డి తిరుపతిరావు, పార్టీ మండల కార్యదర్శులు భుక్యా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, ఎస్ కె నాగులు మీరా, బత్తిని ఉపేందర్, నాయకులు ఎస్ కె మీరా సాహిబ్, కార్పొరేటర్లు ఎల్లంపల్లి వెంకట్రావు, యర్రా గోపి తదితరులు పాల్గొన్నారు.

బీడీ ప్యాకింగ్ కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు అందించాలి

బీడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు
ము శం రమేష్

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -09(అక్షరం న్యూస్)

బీడీ ప్యాకింగ్ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు తో పాటు.. రు.2500 పెన్షన్ నెల రోజులు పూర్తిగా పని కల్పించాలని తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ము శ ము రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వారి ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండలం లో గల బీడీ కంపెనీ లో పనిచేస్తున్న బీడీ ప్యాకర్ల ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేశారు ఈ సందర్భంగా ము శం రమేష్ మాట్లాడుతూ బీడీ ప్యాకర్లు చాలామందికి స్వంత ఇల్లు లేక కిరాయికుంటూ ఆర్థిక ఇబ్బందుల గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు చాలా బీడీ కంపెనీలు నెలలో వారం పది రోజులే పని కార్మికులకు కల్పిస్తున్నది అని, ప్రభుత్వం బీడీ కార్మికులందరికీ రు.2500 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు కార్మికులకు పెన్షన్ అమలు కాకపోవడంతో చేతినిండా పని లేక పెన్షన్ రాక ప్యాకింగ్ కార్మికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు ప్రభుత్వం బీడీ మీద విపరీతమైన టాక్స్ వసూలు చేస్తున్నది కానీ కార్మికుల సంక్షేమం గురించి ఖర్చు చేయడం లేదని . బీడీ పరిశ్రమ నుండి జీఎస్టీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని దారి మల్లించి బడా పెట్టుబడిదారులకు అప్పజెప్పుతోందని మండిపడ్డారు కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మికులు ఇల్లు కట్టుకోవడానికి ఇచ్చే హౌసింగ్ లోన్ పథకాన్ని కూడా రద్దు చేయడం జరిగింది అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు ఎలక్షన్ల సందర్భంగా బీడీ కార్మికుల ప్యాకర్ల ఓట్ల కోసం అనేక హామీలు ఇచ్చిన . ప్రభుత్వం ఇప్పటికైనా బీడీ కంపెనీలు నిరంతరం పని కలిగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు శురం పద్మ ముస్తాబాద్ మండల నాయకులుకుర్ర రాకేష్ పాల్గొన్నారు.

వైరా లో సోనియా గాంధీ కి జన్మదిన వేడుకలు..

ఖమ్మం/వైరా డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు 60 ఏళ్ల తెలంగాణ స్వప్నాన్ని సహకారం చేసి నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన శ్రీమతి సోనియా గాంధీ కి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ తినిపించుకుంటూ అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు గర్భిణీలకు ఫ్రూట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, కట్ల రంగారావు, దాసరి దానియేలు, బత్తుల గీత,గుడిపూడి సురేష్,పాలేటి నరసింహారావు, బోళ్ళ గంగారావు, పణితి శ్రీను, మిట్టపల్లి నాగి, పమ్మి అశోక్, పొదిలి హరినాథ్, సూర్యదేవర శ్రీధర్, చప్పిడి వెంకటేశ్వరరావు, దార్న రాజశేఖర్,బి.డి.కే రత్నం, పల్లపు కొండలు, గూగులోతు రాము, తేళ్ళూరి వీరయ్య, ఉబ్బనపల్లి నాగరాజు, మెరుగు వెంకటి, నారపోగు రవి, వాంకుడోత్ భిక్యా, వీరంశెట్టి సీతారాములు, కొమ్ము భద్రయ్య, గూగులోత్ లక్ష్మి బాయ్, తేజావత్ స్వామి, కొమర్నేని కిరణ్, రేచర్ల నాగేశ్వరరావు, దురిశెట్టి నరసింహారావు, ముత్యాల కోటి, మంద జీవన్, తేజావత్ బాలమ్మ, రేచర్ల రాముడు, షేక్ అఫ్జల్, ఆది ఆనందరావు, జవ్వాజి నాగరాజు, షేక్ పండు, పోలా శీను, ఎస్.కె అనీఫ్, మరికంటి శివ, మరికంటి గోపి, బత్తుల శ్రీను, పఠాన్ జానీ, డిజె మున్నా, షేక్ . సహీల్, కుంభంపాటి సత్యనారయణ, కాకాటి ఏసు తదితరులు పాల్గొన్నారు

సర్పంచులు అరెస్టు అప్రజా స్వామికం... సిపిఎం

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

తల్లాడ స్థానిక మండల కేంద్రంలో ఉన్న సర్పంచులు తమ పెండింగ్ బిల్లుల సమస్యలు పరిష్కరించాలని సర్పంచుల జేఏసీ నిర్ణయం మేరకు హైదరాబాదు బయలుదేరిన తల్లాడ మండల పరిధిలో ఉన్న సర్పంచులను ముందస్తుగా అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని సిపిఎం మండల కమిటీ ఖండించింది సర్పంచులు పదవీకాలం ముగిసి 11 నెలలు అయినా ఇంతవరకు వారు అనేక చోట్ల అప్పులు తెచ్చి గ్రామపంచాయతీకి అభివృద్ధికి పెట్టిన నిధులను విడుదల చేయాలని పలు సందర్భాల్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సమస్యలను పరిష్కరించకపోగా నిరసనకు పిలుపునిచ్చిన సర్పంచులను అరెస్టు చేయటం దుర్మార్గపు చర్య అని సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు.

అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచులు శీలం కోటిరెడ్డి, నల్లమోతు మోహన్ రావు తదితరులు ఉన్నారు.

ఊడుగు రామయ్య కుటుంబ సభ్యులను ఓదార్చిన ..టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంనారాయణ

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

మాజీ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉడుగు రామయ్య కుటుంబ సభ్యులు పరామర్శించి నివాళులర్పించిన టి యు డబ్ల్యూ జే (ఐ జే యు)రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంనారాయణ తిరుమలాయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉడుగు రామయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న రాంనారాయణ గ్రామంలోని ఉడుగు రామయ్య నివాసంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా రామయ్య తో ఉన్న కుటుంబంతో అనుబంధాన్ని ఆయన పంచుకున్నారు ఎంతో నిబద్ధత గల వ్యక్తి ఆయన జీవితం అందరికీ ఆదర్శమని తెలిపారు. ఆయనకు నివాళులర్పించిన వారిలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా కార్యవర్గ సభ్యులు చెరుకుపల్లి శ్రీనివాస్, పప్పుల శ్రీనివాసరావు కూరపాటి విజయకుమార్, మేకల నాగరాజు తదితరులు నివాళులర్పించారు.

పుస్తే మట్టెలు అందచేత

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -09 (అక్షరం న్యూస్)

ము స్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో ఇద్దరు నిరుపేద యువతుల వివాహానికి పుస్తె మట్టెలు అందచేశారు గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వర్ రావు విద్యాసాగర్ రావు లకు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు వారి ఆర్థిక పరిస్థితి తెలుపగా ఇద్దరికీ పుస్తె మట్టెలు ఒక చీరపంపియడం తోస్థానికుల తో కలసి వధువు తల్లి తండ్రులకు అందచేశారు నిరుపేద కుటుంబ సభ్యులు చిట్టినేని మాధవి వెంకటేశ్వరరావు విద్యాసాగర్ రావు లకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాడేపు ఎల్లం జంగా ప్రభాకర్ రెడ్డి పోతారం సతీష్ కొమ్మటి శ్రీనివాస్ సుద్దాల హనుమయ్య జంగబాల్ రెడ్డి జెల్ల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

యస్.బి.ఐ.టి. లో ఘనంగా మేనేజ్మెంట్ విద్యార్థుల స్వాగత వేడుకలు..

SBIT
VARNA BHARATHI

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

ప్రతి వ్యక్తి వ్యక్తిగత క్రమశిక్షణతో పాటు ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవాలని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన మేనేజ్మెంట్ విద్యార్థుల స్వాగత వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆర్థిక వ్యవహారాలపై ప్రణాళిక లేకపోవటం వల్ల ఎందరో ఉద్యోగస్తులు కూడా ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటునట్లు వారు అభిప్రాయపడ్డారు. మేనేజ్ మెంట్ విద్యార్థులుగా ఆర్థిక సంబందమైన వ్యవహారాలపై నిర్దిష్ట వైకరి కలిగి ఉండాలని వారు సూచించారు.ఇంజనీరింగ్ వంటి టెక్నికల్ విద్యతో పాటు మేనేజ్మెంట్ కోర్సులకు కూడా డిమాండ్ ఉందని, హెచ్.ఆర్, మార్కెటింగ్ మరియు ఫైనాన్స్ రంగాలలో విపరీతమైన అవకాశాలు ఉన్నాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఉద్యోగ అవకాశాలతో పాటు బ్యాంకింగ్ మరియు వ్యాపార రంగాలలో సైతం మేనేజ్మెంట్ విద్యార్థుల కొరత ఉందని, సరైన ప్రణాళిక కలిగి ఉంటే అవకాశాలు వాటంతట అవే దరిచేరతాయని వారు సూచించారు.తమ కళాశాలలో మేనేజ్మెంట్ కోర్సులకు ప్రత్యేక కార్యచరణ రూపొందించామని, 'కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్ పై ప్రత్యేక శిక్షణను ఇస్తూ టీమ్ లీడర్స్ గా ఎదిగేందుకు తర్ఫిదును ఇస్తునట్లు కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. ఇప్పటికే తమ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో గోల్డ్మెడల్ సాధించారని వారు గుర్తు చేసారు. తదనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు నృత్యాలతో నూతన విద్యార్థులను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో యమ్.బి.ఏ. విభాగ అధిపతి డా" పి. రామకృష్ణ మరియు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, డా" జె. రవీంద్రబాబు, డా" యన్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) డిసెంబరు 09: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్సి పరిసరాలతో పాటు వైద్య సిబ్బంది ఆస్పత్రికి వస్తున్న వారి పట్ల అనుసరిస్తున్న తీరు, రోగులకు పంపిణీ చేస్తున్న మందులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు కార్యక్రమంలో తాసిల్దార్ మోసిన్, పీహెచ్సీ వైద్యాధికారి కమలహాసన్, సిహెచ్ ఓ రామ్ కిషన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హలో బీసీ చలో ఢిల్లీ..మహా సభను విజయవంతం చేయండి

విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 50.శాతం రిజర్వేషన్ కల్పించాలి: ఎడవల్లి కృష్ణ

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.09/ అక్షరం న్యూస్: హలో బీసీ చలో ఢిల్లీ మహా సభను విజయవంతం చేయాలనీ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడవల్లి కృష్ణ పిలుపునిచ్చారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పొన్నం ఉపేందర్ నాయుడు ఆధ్వర్యంలో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎడవల్లి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు సబ్ కోటా సాధన, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ ల సాధన, బీసీ విద్యార్థులకు 100శాతం ఫీజు రియంబర్స్ మెంట్ సాధన, కులగణన చేపట్టాలని, బీసీలకు దామాషా పద్ధతిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలనే డిమాండ్ తో ఈ నెల ఢిల్లీలో జరగనున్న సభకు అన్ని బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ ప్రతినిధులు హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు సీమకుర్తి రామకృష్ణ, చెంగపొంగు సైదులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలి...

- **అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**
- **నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనాలి..**
- **19 వేల రైతుల నుంచి 1,19,952 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు..**
- **సన్న రకం పండించిన 12 వేల 441 మంది రైతులకు బోనస్ క్రింద 38 కోట్ల 84 లక్షలు జమ..**
- **కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను**
- **ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి..**
- **కొనిజర్లలోని ఐ.కె.పి. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్..**

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

సోమవారం అదనపు కలెక్టర్, కొణిజర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు, తదితర వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి ఖమ్మం జిల్లాలో 340 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 19 వేల మంది రైతుల నుంచి లక్షా 19 వేల 952 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, లక్షా 18 వేల 220 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలించామని అన్నారు. జిల్లాలో మొత్తం 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొరకు గోడౌన్ స్థలం అందుబాటులో ఉందని అన్నారు.

జిల్లాలో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు మద్దతు ధర క్రింద మొత్తం 278 కోట్ల 29 లక్షలు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటికి 181 కోట్లు 83 లక్షలు చెల్లించడం జరిగిందని అన్నారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.సన్న రకం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, ఖమ్మం జిల్లాలో సన్న రకం వడ్లు పండించిన 12 వేల 441 మంది రైతులకు బోనస్ క్రింద ఇప్పటి వరకు 38 కోట్ల 84 లక్షలు జమ చేశామని అదనపు కలెక్టర్ అన్నారు.

ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రతి వివరాలు రికార్డుల్లో నమోదు చేస్తూ పకడ్బందీగా నిర్వహణ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు.ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లా సమస్యలపై కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు బీఆర్ఎస్ ఎంపీల వినతి..

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు స్టేషన్లలో నెలకొన్న రైల్వే సంబంధిత సమస్యలపై ఢిల్లీలో సోమవారం బీఆర్ఎస్ ఎంపీలు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వినతి అందజేశారు. పార్లమెంటరీ పార్టీ నాయకుడు కేఆర్ సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ దామోదర్ రావులు రైల్వే మంత్రిని కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భద్రాచలం రోడ్ స్టేషన్ (కొత్తగూడెం) నుంచి హైదరాబాద్ కు కోవిడ్ సమయంలో రద్దు చేసిన రైళ్లతో పాటు, అదనంగా మరికొన్ని రైళ్లు నడపాలని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతికి ప్రత్యేక రైలు నడపాలని కోరారు. గాంధీపురం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం ఎత్తు పెంచి, ఆధునీకరణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కారేపల్లి స్టేషన్ ను అభివృద్ధి చేయడం తో పాటు గతంలో ఉన్న రిజర్వేషన్ కౌంటర్ ను పునరుద్ధరించాలని కోరారు. ఖమ్మం స్టేషన్లో బీహార్, జైపూర్ వెళ్లే రైళ్లను ఆపాలని వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ ఎంపీల విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి ఆయా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ముస్లింల స్మశానవాటిక, ఈద్గా లలో కరెంట్ స్తంభాలు, లైట్లు ఏర్పాటు చేయండి

గ్రీవెన్స్ డే లో అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన ఈద్గా కమిటీ అధ్యక్షులు : ఫహీమ్ దాదా

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.09/ అక్షరం న్యూస్ :

రామవరం ముస్లింల స్మశాన వాటికలో మరియు ఈద్గా లలో కరెంట్ స్తంభాలు లైట్లు ఏర్పాటు చేయాలని రామవరం ఖబరిస్తాన్ మరియు ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఎస్.కె.ఫహీమ్ దాదా గ్రీవెన్స్ డే లో అడిషనల్ కలెక్టర్ కలిసి మెమోరం ఇవ్వడం జరిగింది .అనంతరం ఫహీమ్ దాదా మాట్లాడుతూ చనిపోయిన వారికి సాయంత్రం వేళలో దహనానికి తీసుకెళ్లేటప్పుడు చీకటితో యుద్ధం చేయవలసి వస్తుందని, చీకటిలో పాము, తేలు కాటు వేస్తుందని భయభ్రాంతికి గురి అవ్వాల్సి వస్తుందని, చివరి చూపు చూడడానికి సెల్ఫోన్ టార్చ్ తో మోటర్ బండ్ల లైట్లతో చూడవలసిన దుస్థితి ఏర్పడిందని, కొత్తగూడెం పట్టణంలో భాగమైనటువంటి రామవరం లో ఇప్పటికీ ఇదే పరిస్థితి ఉండడం బాధాకరమని, రామవరం ముస్లిం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను అర్థం చేసుకొని 25 పోల్స్ 50 లైట్స్ ఏర్పాటుచేసి తక్షణమే సమస్య పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు రసూల్ పాషా, షమ్మొద్దిన్, ఖయ్యూం, గౌస్, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

దళితులపై జరుగుతున్న దాడులపై ప్రత్యేక చట్టం తేవాలి

- **అంబేద్కర్ అభయహస్తం ద్వారా రూ.12 లక్షలు దళిత జర్నలిస్టులకు అందజేయాలి: రత్న కుమార్**
- **దళిత జర్నలిస్టుల ఫోరమ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, ఫోరమ్ ఆద్వర్యంలో పలువురికి సన్మానం**

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.09/ అక్షరం న్యూస్ :

అంబేద్కర్ అభయహస్తం ద్వారా రూ.12 లక్షలు దళిత జర్నలిస్టులకు కూడా అందజేయాలని దళిత జర్నలిస్టు ఫోరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్ డిమాండ్ చేశారు. దళిత జర్నలిస్టుల ఫోరమ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాషాపోగు జాన్ ఆదేశాల మేరకు దళిత జర్నలిస్టు ఫోరం తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్ ఆధ్వర్యంలో దళిత జర్నలిస్టుల ఫోరమ్ 10 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు కొత్తగూడెం ఎస్సీ ఎస్టీ పిసి మైనార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్న దళిత నాయకులను, నాయకురాళ్లను పలువురిని దళిత జర్నలిస్టు పోరం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టు ఫోరం ద్వారా దళిత జర్నలిస్టుల సమస్యల కొరకు, గత పది సంవత్సరములుగా అలుపెరుగని పోరాటం చేస్తూ, దళిత జర్నలిస్టులను చైతన్యం పరుస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, దళితులు అంటేనే చులకనగా చూసే...ఈ సమాజంలో దళిత జర్నలిస్టు సమస్యలను నిరంతరం పోరాటం చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జాన్, సెక్రటరీ డేవిడ్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి అనేక సమస్యలు తీసుకెళ్లడం జరిగిందని, దళిత జర్నలిస్టులపై జరుగుతున్న దాడులపై ప్రత్యేక చట్టం అమలు చేయాలని , డబల్ బెడ్ రూములు అందజేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో దళిత జర్నలిస్టులకు మొదటి విడుదల అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి యువజన మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ , అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, జర్నలిస్ట్ బరిగెల భూపేష్ కుమార్,మేదిని లక్ష్మి, రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి మహిళా సమైక్య నాయకురాలు కరిష రత్నకుమారి, నక్క సృజన, కూరపాటి రవీందర్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు బరిగెల సంపూర్ణ, దళిత జర్నలిస్టు ఫోరం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, శెట్టి గోపి , రవీందర్, బుపేష్ ,నాగయ్య, వినోద్ , వికాస్, తదితర నాయకులు పాల్గొన్నారు .

ఎన్ టి పి సి లో శ్రీఅయ్యప్ప స్వామి వారికి ఆభరణాల అలంకరణ

జ్యోతి నగర్, ఎన్టిపిసి డిసెంబర్9 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మార్గశిర మాస శుద్ధ నవమి సోమవారం సాయంకాల ప్రదోషా కాలమందు హరి హర దేవాలయ ప్రాంగణం లోని శ్రీ అయ్యప్ప స్వామి వారికి ఆభరణాలతో గిరి ప్రదక్షణం చేసి అలంకరణ చేయడం జరిగింది.వెంకటేశ్వర స్వామి వారి అర్చకులు శ్రీమాన్ వాణమామలై రామాచార్యులు , గాయత్రి మాత ఆలయ అర్చకులు రాజ నరేంద్ర శర్మ హరతులతో స్వామి వారికి స్వాగతం పలికారు. అనంతరం వేదపండితులు బ్రహ్మ శ్రీ శ్రీ రాంపల్లి వామన శర్మ ఆధ్వర్యంలో పడిపూజ జరిగింది. ఇక్కడ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి, పొలినేని సంపత్ రావు, టి వి ఆర్ చంద్ర గురుస్వామి, వేణు గోపాల్ స్వామి, భరత్ స్వామి, రజని కాంత్ స్వామి, శ్రీనివాస్ భక్తులు పాల్గొన్నారు .

తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..

కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీమతి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టి సోనియా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో, ఇక్కడ ప్రజలతో సోనియాగాంధీది విడదీయలేని అనుబంధం అన్నారు. 60 ఏళ్ల పోరాటాన్ని గౌరవించి, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చి, మన దశాబ్దాల కలను నిజం చేసిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన కొనసాగుతోందని, సోనియా గాంధీ ఆదేశానుసారం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామని చెప్పారు. అంతేగాక నిరుద్యోగులకు ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించామని, రైతన్నలను రుణ విముక్తులు చేశామని అన్నారు. ఇక సోనియాగాంధీ జన్మదినము తెలంగాణ ప్రజలకు పండగ రోజు అని, సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవసరం తెలంగాణ ప్రజలకు ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్

దీవిల కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి మాకర ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతేపల్లి భాస్కరరావు, కాంగ్రెస్ పార్టీ యూత్ మాజీ మండల అధ్యక్షుడు కటిక కిరణ్ కుమార్, పగడాల లచ్చిరెడ్డి, రాయల రాము, మారెళ్ళ మల్లికార్జునరావు, బండి బాలశౌరి, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్, శ్రీను, (కెవి) వెంకటేశ్వరరావు, ఎస్ కె జమాల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విజయ్ దివస్ వేడుకలు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -09(అక్షరం న్యూస్)

తెలంగాణ సాధకులు చంద్రశేఖర్ రావు నవంబర్ 29 దీక్షా దివాస్ ద్వారా తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో ఆమరణ నిరహార దీక్షలి ప్రారంభించి సకల జనులనులి ఒక్కటి చేసి దేశములో కేంద్రప్రభుత్వం దిగి వచ్చేలా చేసి డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటింపజేసిన తెలంగాణ సాధించి ఆమరణ దీక్ష విరమణ చేసిన రోజు ను

విజయ్ దివాస్ వేడుకలు బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు ముస్తాబాద్ మండల కేంద్రం లో తెరాస శ్రేణులు ,అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ తల్లి విగ్రహలకు పూల మాలలు వేసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గాంధీ, నెహ్రూ సహా ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు కొట్లాడితే భారత దేశానికి స్వాంత్ర్యం వచ్చింది అనేది ఎంత నిజమో.. కేసిఆర్ నిరాహార దీక్షతో దిగివచ్చిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం.. తెలంగాణ ఏర్పాటు ప్రకటన డిసెంబర్ 9, 2009న చేయడం అంతే నిజం.అన్నారు నవంబర్ 29 దీక్షా దివస్ లేకపోతే.. డిసెంబర్ 9 విజయ్ దివస్ లేదని ఇవి లేకుండా జూన్ 2 తెలంగాణ జన్మ దివస్ లేదన్నారు దగాపడ్డ నేల విముక్తి కోసం ఉద్యమ సారథే ప్రాణత్యాగానికి సిద్ధమై తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఊపిరిపోసిన దీక్షా విజయ్ దివస్ సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలకు, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు గ, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు

ఎద్దండి నర్సింహా రెడ్డి మాజీ సెస్ డైరెక్టర్ కోమ్ము బాలయ్య,ముస్తాబాద్ మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా, మహిళా నాయకురాలు కుర్ర సావిత్రి,శాడా శ్రీనివాస్ బీ ఆర్ ఎస్ నా యకులు చెవుల మల్లేశం,జహీంర్ ,మాజీ ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు రచమాడుగు సంతోష్ రావు, గూడూరి భరత్, మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, మాజీ మండల కో అప్షన్ మెంబర్ అన్వర్, మండల బీ ఆర్ ఎస్వీ అధ్యక్షులు ఎండీ నావాజ్, బాలయ్య, మధు,మాజీ ఎంపీటీసీ కంచం మంజుల నర్సింలు మహిళా నాయకురాలు స్వర్ణ లత,నవీన,మీడిదొడ్డి షేరయ్య యాదగిరి, భూమయ్య, ముక్క మల్లయ్య, బిక్షపతి, డబ్బేడ రాజు, గణేష్, గుణశేఖర్ దేవరాజు,మహేష్,రాజు,బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కోల్ ఇండియా కబడ్డీకి ఎంపికైన..సింగరేణి జట్టుకు కోచింగ్ క్యాంపు ప్రారంభం

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ కోల్ ఇండియా పోటీలకు ఎంపికైన సింగరేణి కబడ్డీ జట్టుకు జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో కోచింగ్ క్యాంప్ ప్రారంభించారు. వర్క్ ఫీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో కంపెనీ స్థాయి కబడ్డీ 2024-25 వార్షిక క్రీడా పోటీలలో ఎంపికయిన ఆర్జీ. 1 ఏరియా కబడ్డీ గ్రుఫ్ త్వరలో జరుగబోవు సి.ఐ.యల్ కోల్ ఇండియా లిమిటెడ్ స్తాయి లెవల్లో పాల్గొనుటకై క్రీడాకారులకు శిక్షణను జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణకు హైద్రాబాద్ నుండి వచ్చిన కోచ్ సరిరామ్ కబడ్డి క్రీడాకారులకు మెళకువలు మరియు తర్ఫిదు ఇస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ హాజరయి త్వరలో జరుగబోవు సి.ఐ.యల్ కోల్ ఇండియా లిమిటెడ్ స్తాయి లెవల్ క్రీడలలో గెలుపొంది బహుమతులతో విజేతలుగా తిరిగి రావాలని క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి గుర్తింపు సంఘం అరెల్లి పోషం , పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి బంగారు సారంగపాణి, వీరారెడ్డి, స్పోర్ట్స్ సూపర్ వైజర్స్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సోనియమ్మ ఆశీస్సులతోనే ప్రజా పాలన

- తెలంగాణ ప్రజల కోసం సోనియా గాంధీ... ఆరు గ్యారంటీలు ఇచ్చారు
- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు
- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కంచర్ల చంద్రశేఖర్, దేవిప్రసన్న, ఆళ్ళ మురళి, నాగా సీతారాములు, శంకర్ నాయక్

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.09/ అక్షరం న్యూస్: కోట్లాదిమంది తెలంగాణ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహా నాయకురాలు సోనియమ్మ అని ,ఆమె తెలంగాణకు తల్లి లాంటిదని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, ఐఎన్టీయూసి నాయకులు శంకర్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేకు కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఏళ్ల తరబడి సుదీర్ఘంగా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు జరిగితే, చివరకు సోనియా గాంధీ ధైర్యంతో పార్లమెంటు తలుపులను మూసి తెలంగాణ ఇచ్చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని గౌరవించి ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని తెలంగాణను పాలించడానికి మార్గ నిర్దేశం చేసిన మహనీయురాలు సోనియా గాంధీ అని కొనియాడారు.తెలంగాణకు కష్టం వచ్చినా, నష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, సోనియా గాంధీ ఓ తల్లిలా భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ బిడ్డలకు సోనియానే తల్లి అన్నారు. తెలంగాణ ప్రజల కోసం సోనియా గాంధీ ఆరు గ్యారంటీలను ఇచ్చి మరింత భరోసా కల్పించారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల సమిష్టి కృషి వల్లే నేడు ప్రభుత్వం ఏర్పడిందని, ఇన్నేళ్లు కార్యకర్తలు ఎన్నో కష్టాలు పడ్డారని, ఎన్నొ కేసులు ఎదుర్కొన్నారని, కార్యకర్తలకు మాట ఇస్తున్నామని వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసిన వారికే పదవులు ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు లతో మాట్లాడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, పెదబాబు, ఐఎన్టీయూసి నాయకులు శంకర్ నాయక్, సెంట్రల్ రైల్వే బోర్డ్ సభ్యులు, కౌన్సిలర్ వై శ్రీనివాస్ రెడ్డి, తలుగు అనిల్, పరమేష్ యాదవ్, దిశ కమిటీ సభ్యులు ఆనంద్ రావు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, బాలిశెట్టి సుందర్ రాజ్, సుందర్ లాల్ కోరి, కెకె శ్రీను, పోస్ట్ ఆఫీస్ వాసు, బాల ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, రాజుగౌడ్, జయప్రకాష్, పూనెం శ్రీనివాస్, అంతడపుల కృష్ణ, బండి వెంకటేశ్వర్లు, యాసారపు నర్సింహారావు, జిడీ మహేష్, లాలు, చిన్న, చింత రమేష్, కొంపల్లి వీరయ్య, కడియాల సత్యనారాయణ, బొబ్బిల రాజు, చింత మాధవ్, బొబ్బల వెంకట్ యాదవ్, పెనగడప నాగారాజు, కున్సోత్ కిషన్, బోదాసు కనకరాజు, అజ్మీరా మంగ్య, ధారావత్ లక్ష్మణ్, మహిళా నాయకురాళ్లు వాణిరెడ్డి, హైమావతి, రమాదేవి, రుక్మిణి, శాంతి, స్వాతి రెడ్డి, స్వప్నరెడ్డి, హేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నల్గొండ/ అడవిదేవులపల్లి/ డిసెంబర్ 9 /అక్షరం టౌన్ న్యూస్ :

అడవిదేవులపల్లి మండల పరిదిలోని ఉల్సాయిపాలెం గ్రామం బంగారిగడ్డ ఆవాసానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్త కేతావత్ హాతీరాం, ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారు బి.ఆర్.ఎస్ పార్టీ సబ్యత్వం కలిగి ఉండడం వల్ల వారికీ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు చొరవతో మంజూరు అయిన బి.ఆర్.ఎస్ పార్టీ ప్రమాద భీమా 2 లక్షల రూపాయల విలువగల చెక్కును స్థానిక రెడ్డికాలనీలో గల బిఆర్ఎస్ కార్యాలయంలో ఈరోజు వారి కుటుంబీకులకు బి ఆర్ఎస్ నాయకులు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ సభ్యత్వం కల్గివున్న ప్రతి కార్యకర్తకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించిందని పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబసభ్యులకు అండగా నిలిచేందుకు ఈ ప్రమాద భీమా సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు.. కార్యక్రమంలో డీసీఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ ఛైర్మన్ దుర్గ0పూడి నారాయణ రెడ్డి, తాజా మాజీ ఎంపిపి ధనావత్ బాలాజీ నాయక్, తాజా మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, నాయకులు ధనావత్ లచ్చీరామ్ నాయక్, పకీర నాయక్, స్వామి నాయక్, లకుపతి నాయక్, లావుడి జాను నాయక్, షేక్ ఫయాజ్అి తదితరులు పాల్గొన్నారు...

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ

సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -09(అక్షరం న్యూస్ ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో డిజే పాటలు డ్యాన్సులతో ప్రజా పాలన సంవత్సర కాల విజయోత్సవం, సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా రాజీవ్ గాంధీ ప్రధాన కోడల నుంచి తెలంగాణ తల్లి వరకు డీజే చప్పుళ్ల మధ్య భారీ ర్యాలీ నిర్వహించారు ప్రధాన కోడలు చేరుకొని కేక్ కోసి మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూగత పదేండ్ల విధ్వంస నిర్బంధ దొర గడీల పాలలను బద్దలు కొట్టి కాంగ్రెస్ పార్టీకి ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టిన రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా ముస్తాబాద్ మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు వారానికి రెండు రోజులు ఉంటాను అంటూ బతిమాలి ఓట్లు వేయించుకున్న నియోజకవర్గ ఎం ఎల్ ఏ ఎక్కడ అని ఏద్దేవా చేశారు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఎన్నిసార్లు ఓడిపోయినా కూడా ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు అన్నారుపదేళ్ల విధ్వంస పాలన ఈ సంవత్సర కాలంలో సరి చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆరు నెలల కాలం పాటు ఎలక్షన్ కోడ్ ఉన్న కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఒకదాని వెంట ఒకటి 6 గారంటీలను నెరవేరస్తుంది అన్నారు , అయినా కూడా ప్రజలు ప్రతిపక్ష హొదా ఇస్తే బావ బామ్మర్దులు ఆ బాధ్యతను మరిచి ఇష్టారీతిన ప్రవర్తించడం తెలంగాణ సమాజం గమనిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి ఎంపీటీసీలు మండల కాంగ్రెస్ నాయకులు పలు గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుబి

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనాలి

... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

లిలికొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన టార్పాలిన్ కవర్లు అందించాలిలిలిధాన్యం కొనుగోలు, రైతులకు చెల్లింపుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్- 09 అక్షరం న్యూస్

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు, రైతులకు చెల్లింపుల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు. ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జీవశాస్త్ర ఫోరం పెద్దపెల్లి జిల్లాస్థాయి సైన్స్ (జీవశాస్త్రము)టాలెంట్ టెస్ట్ నిర్వహణ.

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్ టి పి సి జ్యోతి నగర్ (టీటీస్) పాఠశాలలో సోమవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల వరకు, రామగుండం మండలంలోని , వివిధ జడ్పీ , ప్రభుత్వ, రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలల..పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ..తెలంగాణ జీవశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో... జిల్లాస్థాయి జీవశాస్త్ర సైన్స్ టాలెంట్ పరీక్షను నిర్వహించారు. ఎన్టిపిసి జెడ్పి స్కూల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి జయరాజు , మరియు పెద్దపెల్లి జిల్లా జీవశాస్త్ర ఫోరం అధ్యక్షులు గుళ్ళ అంజన్ కుమార్ ,ప్రశ్నాపత్రాన్ని ఇనాగరేషన్ చేసి విడుదల చేశారు. రామగుండం మండల స్థాయిలో నిర్వహించిన జీవశాస్త్ర టాలెంట్ టెస్ట్ లో వివిధ పాఠశాలల నుండి టాలెంట్ టెస్ట్ కు హాజరైన 22 మంది విద్యార్థులలో మొదటి స్థానాన్ని ఏ. ఆశ్రిత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్టిపిసి మొదటి స్థానాన్ని, మరియు కే .సాయి కార్తీక్ రెండవ స్థానాన్ని పొంది, జిల్లా స్థాయి జీవశాస్త్ర టాలెంట్ టెస్ట్ కు అర్హత సాధించారు, వీరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి జయరాజు జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Telangana Biological Science Forum (TBSF) Peddapalli
Mandal Level Science Talent Test

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem
Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609